GIRDHARI, RNI Regn.No.TELTEL/2021/80612, Date of Pub - 25th of every month
Date posting - 1st of every month at BPC-IV, Patrika Channel, HYD - 01
Postal Regn.No.HQ/SD/525/2024-2026; Licensed to Post without prepayment
WPP No.PMG/TS/HQR/SC-04/WPP/2024-2026



పూజ్య గురుదేవుల దివ్య సన్నిధిలో సుందర సత్సంగ శాఖలు





Edited, printed, published and owned by Swami Sundara Chaitanyananda, Printed at M/s Karshak Print Solutions Pvt. Ltd., Moula Ali, Hyd - 500 040.

IF UNDELIVERED PLEASE RETURN TO :
SUNDARA CHAITANYA ASHRAM
HYDERABAD - 500 043

గిరిధారి

గురువు - కల్పతరువు

జూలై 2026

శాశ్వత చందా రూ.1200/-
10 సం॥లకు



వేదిక చైతన్య కల్పతరువు   లేదిక జ్ఞానానికి కరువు

యజ్ఞ పోషకులు



శ్రీమతి పి.శంకరమ్మ
శ్రీ పి.కిషన్
నిర్మల్, రూ.61,112/-



శ్రీమతి పి.శ్రీలత
శ్రీ పి.శ్రీనివాస్
నిర్మల్, రూ.61,112/-



డా॥ శ్రీమతి పి.సమత
డా॥ శ్రీ పి.సంతోష్
నిర్మల్, రూ.61,112/-



శ్రీమతి పి.పరమేశ్వరి
శ్రీ పి.సతీష్ కుమార్
నిర్మల్, రూ.61,112/-



శ్రీమతి పి.శ్రీదేవి
శ్రీ పి.మనోహర్
నిర్మల్, రూ.61,112/-



శ్రీ పి.లక్ష్మీ నారాయణ
నిర్మల్
రూ.51,000/-



శ్రీ కె.కృష్ణ
హైదరాబాద్
రూ.50,000/-



శ్రీమతి కె.శోభారాణి
శ్రీమతి సి.విజయకుమారి
చిత్తూరు, రూ.50,000/-

మహారాజ పోషకులు



శ్రీమతి ఎమ్.సత్యమ్మ
శ్రీ ఎమ్.వెంకటయ్య
తూప్రాన్, రూ.40,000/-



శ్రీ ఎమ్.సుబ్రహ్మణ్యం
హైదరాబాద్, రూ.30,000/-



శ్రీమతి కె.భూదేవి
శ్రీ కె.అమరేందర్
హైదరాబాద్, రూ.25,000/-



శ్రీమతి కె.పద్మావతి
శ్రీ కె.అశోక్ రావు
హైదరాబాద్, రూ.25,116/-



డా॥ శ్రీమతి రవళి
డా॥ శ్రీ చైతన్య ఆనంద్
గజ్వేల్, రూ.25,000/-



శ్రీమతి పి.ఉమారాణి
వైజాగ్, రూ.25,000/-



శ్రీమతి కె.విజయలక్ష్మి
శ్రీ కె.సత్యనారాయణ
నిర్మల్, రూ.21,112/-



శ్రీమతి ఎ.రోహిణి
శ్రీ ఎ.గోవింద రావు
ఒరిస్సా, రూ.20,000/-

ప్రార్థన






శ్లో॥ ధ్యానమూలం గురోర్మూర్తిః
పూజామూలం గురోః పదం ।
మంత్రమూలం గురోర్వాక్యం
మోక్షమూలం గురోః కృపా ॥

గురుదేవుడే ధ్యానము నందు ధ్యేయరూపుడు. పూజ యందు గురుదేవుని చరణములే అర్చనకు మూర్తులు. గురుదేవుని వాక్యమే జపమునకు ఆలంబనము. గురుకృపయే మోక్షమునకు కారణ మగుచున్నది.

పండుగలు

గురుపూర్ణిమ
29-7-2026



గీతాధారి

ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి : 41 సంచిక : 8

వ్యవస్థాపకులు :
శ్రీ స్వామి సుందర చైతన్యానంద

ఇందులో

సంపాదకులు : శ్రీ స్వామి సుందర చైతన్యానంద


జీవిత సభ్యత్వం - రూ. 1200 /-
(10 సంవత్సరములు)

డి.టి.పి. & కవర్ డిజైన్
సుందర చైతన్యాశ్రమం, హైదరాబాద్

ప్రింటింగు : బైండింగు
కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్


వివరములకు : సుందర చైతన్యాశ్రమం,
దుండిగల్ రోడ్, హైదరాబాద్ - 500 043. ఫోన్:(08418)255777, 9100908777

Visit us at : www.sundarachaitanyam.com (*email : admin@sundarachaitanyam.org*)



ఆప్తవాక్యం

గురుర్దేవో భవ!



ఉత్తిష్ఠత!

'లేవండి'; నిద్ర లేవండి అని తల్లి లాగా నిద్ర లేపింది వేదమాత.

యుగాలు నిద్రించినా,

మగత పోలేదు. మమత తీరలేదు. మాయ పోలేదు. మహిమ రాలేదు.

రాత్రి ఎలాగూ పోయింది.

పగలు కూడా పాడైపోతే ఎలా? అందుకే,

జాగ్రత!

'మేలుకోండి' అంటూ మేలు చూపేందుకు, మేలు చేసేందుకు మేలుకొలుపు పాడింది శ్రుతిమాత. మేలుకొని, మేలుకొలుపులో వెలిగిపొమ్మని సత్యాన్ని ఎరుక పరచింది.

ఎన్నిసార్లు పుట్టామో మహిలో?

ఎన్నిసార్లు కలిశామో మట్టిలో?

దీపాలు వెలిగింది ఎన్నిసార్లు?



ఆరింది ఎన్నిసార్లు? - ఇలాగే కొనసాగితే,

ఉన్న దీపం

నేడున్న దీపం కూడా కొడిగట్టి ఆరిపోతుంది.

తడి ఆరే లోగా గుడి చేరాలి.

బడి మూసే లోగా బుద్ధి పండాలి.

ఎలా చేరాలి?

ఎవరు చేరుస్తారు?

ప్రాప్య వరాన్ నిబోధత!

'గురువులను పొంది తెలుసుకోండి' అని మార్గాన్ని కూడా తెలిపింది శాస్త్రమాత.

ఎవరు చేరుస్తారు గమ్యం?

చేరిన వారే చేరుస్తారు. దరి చేరిన వారే చేరుస్తారు. దారిని పట్టిస్తారు. దరిని అందిస్తారు. వారే గురువులు. అదృష్టవంతులకు, శిక్షణ యోగ్యులకు లఘువులు. వారే ఆచార్యులు. ఆర్ష సంస్కృతీ జీవనంలో చరించిన వారు. ఆర్షధర్మాన్ని అర్థం చేసుకొని ఆచరించిన వారు. ఆచరించి తరించిన వారు. తాము తరించి అన్యులను తరింప చేసేవారు.

స్వయం ఆచరతి పరాన్ ఆచారయతి ఇతి ఆచార్యః

తాను ఆచరించినది పరులు ఆచరించునట్లు చేయువాడు, తాను దర్శించినది పరులు దర్శించునట్లు చేయువాడే ఆచార్యుడు.

ఆచార్యుడు దర్శించినది దేనిని?

'సర్వమాత్మైవ' తల్లక్ష్యం శుద్ధాత్మ దృష్ట్వా వా యః పశ్యతి స ఏవ బ్రహ్మనిష్ఠో భవతి

'సమస్తము ఆత్మయే' అనెడి వాక్య ప్రమాణముతో పరమాత్మనే లక్ష్యముగా దర్శించిన వాడే బ్రహ్మనిష్ఠుడు' అన్నది ఉపనిషత్తు.

సమస్తము ఆత్మయే వని నిర్ణయ మైనపుడు ఆత్మ నుండి దేనినీ వేరు చేయలేము. అన్నీ అన్నిటితో ముడిపడి ఉన్నాయి. కనుక దేనిని నీవు ఆశించినా నీవు ఆశిస్తున్నది ఆత్మనే. ఇది బోధపడే సత్యము కాదు. బోధపడని ఈ సత్యాన్ని ప్రమాణమును చూపి బోధ పడేటట్లు చేయువాడే గురువు. కనుక అతడు బోధగురువు.

బోధను అందించే గురువు, గురువు అందించే బోధ రెండూ ఒక్కటే అని గుర్తించి నపుడే బోధను అందించిన గురువు బోధ కన్నా అన్యమైన వాడు కాదని తెలుస్తుంది. కనుక గురువును దర్శించడ మంటే బోధను దర్శించడ మని భావం.

ఈ సత్యం తెలియని చాలా మంది గురువును కూడా ఒక వ్యక్తిగా గ్రహిస్తారు. తన కన్నను ఉన్నతమైన వ్యక్తిగా భావిస్తారు. ఫొటోగ్రాఫర్ కెమెరాలో రూపాన్ని నిలిపినట్లు, రెటీనాపై గురువు రూపాన్ని నిలుపుకుంటారు. ఇది చాలా ప్రమాద భరితమైన విషయం.

గురువు నీ ముందు వ్యక్తిగా లేడు. విషయంగా ఉన్నాడు. తత్త్వంగా ఉన్నాడు. గురువు నీ ముందున్నది నీతో పోల్చుకొని అతణ్ణి అర్థం చేసుకొనేందుకు కాదు. అతడి బోధను గ్రహించి, ప్రమాణాన్ని స్వీకరించి నీవు అతడి కన్నా భిన్నమైన వాడివి కావని

తెలుసుకొనేందుకే. ఇందుకే గురువును సమీపించాలి. కేవలం ఇందుకే.

సేవాభిః పరితోష్యైనం చిరకాలం సమాహితః సదా వేదాంత వాక్యార్థం శృణుయాత్సు సమాహితః

'సేవల ద్వారా గురువును తృప్తిపరచి అతని వద్ద చాలా కాల ముండి వేదాంత శాస్త్రమును నిరంతరము శ్రవణము చేయాలి' అన్నది ఉపనిషత్తు.

ఆత్మజ్ఞానము అనేది సమాచారం కాదు. సదాచారమూ కాదు. ఆత్మస్వరూపానికి సంబంధించిన జ్ఞానము. కనుక ఆచార్యుని ద్వారానే పొందాలి. కనుక ఈ దశలో శ్రద్ధ ప్రముఖ స్థానాన్ని వహిస్తూ ఉంది.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

అనేది ప్రశస్తమైన వచనం. జ్ఞానార్జనలో ప్రధానమైంది. గురుబోధను అందరూ వింటారు. శ్రద్ధావంతులే గ్రహించగలరు (**శ్రద్ధయా వస్తు ఉపలభ్యతే**).

అంతఃకరణ శుద్ధి కలిగిన శిష్యునికి గురువు ప్రమాణాన్ని అందిస్తున్నాడు. 'గు' అంటే చీకటి.'రు' అంటే నిరోధించువాడు. అజ్ఞాన చీకట్లను పోగొట్టేవాడు అయినందున ఆచార్యుడు 'గురు' శబ్దవాచ్య డయ్యాడని గురుగీత నిర్ణయించింది.

చీకట్లో ఉన్న వస్తువు లేనిది కాదు. ఉన్నట్లు తెలియనిది. ప్రకాశంలో స్పష్టంగా ఉన్నట్లు తెలిసేది. అలాగే జ్ఞాన ప్రకాశంలో ఆత్మకు సంబంధించిన అంధకారం దూరం కాగా, ఆత్మ స్వప్రకాశమై శోభిస్తుంది. ఇట్టి జ్ఞానాన్ని గురువు అందిస్తాడు.

ప్రత్యక్షాది ప్రమాణాలకు ఉపమానాది ఉపాయాలకు ఆత్మ అందేది కాదు అని ఇప్పటికే గ్రహించాము. సువర్ణ హారంలా, సముద్ర తీరంలా ఆత్మ మనకు తెలిసింది కాదు.

ఆత్మ అనంతం అంటుంది శాస్త్రం. ఈ ప్రపంచంలో అనంత మనేది ఎక్కడుంది మనం అర్థం చేసుకోవటానికి? కనుక ఈ పదాన్ని గురువు వివరిస్తేనే మనకు అర్థమవుతుంది. దానిని అర్థమయ్యేలా ఎలా బోధించాలో ఆచార్యునికి తెలుసు. అందుకే ఆయన గురువు.

సర్వార్థాన్ గృణాతీతి గురుః

సర్వ అర్థములను వచించి శ్రోతను ఉద్ధరించే వాడు కనుక ఆచార్యుడు గురువు. ఇక్కడే గురువు సాక్షాత్తు భగవానుడై ప్రకాశిస్తాడు. అట్టి గురువు లభించిన వారికి దేవుడెందుకు? గురువే గోవిందుడు. కనుకనే,

గురుర్దేవోభవ!

'నీ గురువే నీకు దేవుడు అగుగాక!' అని వేదమ్మ దీవించింది.

తద్విజ్ఞానార్థం సః గురుమేవ అభిగచ్ఛేత్ సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్

'అట్టి జ్ఞానమును పొందుటకు చేతిలో సమిధలను ఉంచుకొని, శ్రోత్రియ బ్రహ్మనిష్ఠుడైన గురుదేవుని ముముక్షువు ఆశ్రయించు చున్నాడు' అన్నది ముండకోపనిషత్తు.

గురువును అందరూ సమీపించ గలరు. గురువుతో కలిసి అందరూ జీవించ లేరు. గుర్తు తెలిపే గురువును గుర్తించి జీవించాలంటే, ముందుగా తన గుర్తులను చెడిపేసుకోవాలి. అప్పుడే చెడని అందము చిత్తంలో నిక్షిప్త మౌతుంది.

గురువు ఎవరు? ఆయన మహిమ ఎలాంటిది?

గురువు వద్ద ఎలా చరించాలి? ఎలా తరించాలి?


గురోః ప్రసాదా దన్యత్ర నాస్తి సుఖం మహీతలే

గురుదేవుని అనుగ్రహమునకు దూరంగా ఈ ప్రపంచంలో సుఖ మనేది ఎక్కడా లభించదు.

గురుభక్తి లేని వారికి గురువు లభించినా ప్రయోజనం ఉండదు. అన్నం విలువ ఆకలున్నప్పుడే తెలుస్తుంది.

అనేక జన్మల పుణ్యాల పంటగా సద్గురువు లభిస్తాడు. పాడు చేసుకుంటే, పుణ్యం పోతుంది. మళ్ళీ జన్మలే మిగుల్తాయి.

కాలం ప్రాణం పోసిన క్షణం - కాలాన్ని కబళిస్తోంది క్షణం క్షణం
ఉన్నదేదీ కాదు మనం
మనమే మనలో ఉన్న నిజం - అని, దారిని మరలించి
చెడు దారిని మరిపించి - భ్రమను తొలగించి
ప్రమను మదిలో దించి



మనస్సును ఊరించి, మహిమను ఊరేగించే గురువుల మార్గంలో మాయను మాయం చేసుకుందాం. మహిమను సొంతం చేసుకుందాం. మనము తరిద్దాం. ఇతరులను తరింప చేద్దాం. ఈ విధంగా గురుఋణాన్ని, ఋషి ఋణాన్ని తీర్చుకుందాం.

మహర్షుల మార్గంలో
మీకు తోడుగా
మీ

ఓం స్వామి సుందర చైతన్యానంద

కరుణామయ దేవా!

పాట (చైతన్య గానం - 5) శ్రీమతి సి.పద్మ



పల్లవి: కరుణామయ దేవా! జై జై గురుదేవా!

అనుపల్లవి: అజ్ఞాన నాశక! సుజ్ఞాన పోషక!
సద్గురు మహదేవా! ॥ కరుణా ॥

చరణములు:

1. తరువు ఒక్కటైనా పక్షులు పదివేలు
గురువు ఒక్కడైనా శిష్యులు వేలకు వేలు
భావికి దారిదీపాలు ॥ కరుణా ॥

2. దేశం కాలం మాయాజాలం సోకని నిరామయా!
అండ పిండ బ్రహ్మాండంబున వెలసిన వేల్పువయా!
మా భ్రాంతిని బాపుమయా! ॥ కరుణా ॥

3. నేనే దైవము - మ్రొక్కు నీ వనుచు పలికెదరు సురులు
నీవే బ్రహ్మము - నేనే నీవని పలుకును గురుకవులు
మాకు కామధేనువులు ॥ కరుణా ॥

4. జాతి ధనాలు కులభేదాలు
తెలియని మహనీయా!
శాంతి ప్రేమలు జ్ఞాన జ్యోతులు
పంచే దయామయ! చైతన్య హృదయ నిలయ! ॥ కరుణ ॥

గురుదేవుడు గోవిందుడే. ఆదిలేని గురుదేవుడు ఆది దేవుడే. ఇలలో గురు దేవునికు సరితూగు వేలుపు లేడు. అందుకే ఆయన ఇలవేలుపు అయ్యాడు. పరతత్త్వాన్ని ఎరింగింప పరమాత్మకే సాధ్యం. పరతత్త్వాన్ని బోధించే గురుదేవుడు పరమాత్మ స్వరూపమే. ఇహ ముంటే పరముండదు. పరముంటే ఇహముండదు. కానీ, భవ సాగరాన్ని దాటించగల గురు భగవానుడు ఇహపరాల మధ్య వారధి వంటివాడు. గురువులో ఉన్నదంతా బ్రహ్మ జ్ఞానమే. బ్రహ్మము, బ్రహ్మ జ్ఞానము వేరు కాదు. కనుక గురువు సాక్షాత్ పరబ్రహ్మమే.

మోక్ష మనే పదం అందరికీ తెలుసు. కానీ, ఆ పదానికి అర్థం ఎందరికి తెలుసు? శాంతి తీరాలను చేరాలనుకుంటాము, కర్మవలయంలో కూరుకుపోతుంటాము. మనం ఆశించే నిత్య శాంతి మన స్వరూపమే అయి ఉంది. ఉన్నదే కనుక దానిని తెలుసుకుంటే సరిపోతుంది. లేనిదానిని పొందేందుకు కర్మ అవసరం. ఉన్నదానిని తెలుసుకునేందుకు జ్ఞానం అవసరం. గురు భాస్కరుని కరుణా కిరణం సోకనిదే శిష్యుని మనోగగనంలో అవగాహన అంకురించదు, అజ్ఞానం అంతరించదు.

"జన్మ నిచ్చిన తండ్రి, ముందు పుట్టిన అన్న, విద్య చెప్పిన గురువు - వీరు ముగ్గురు తండ్రులు" అని పూజ్య గురుదేవులు తమ 'చైతన్య రామాయణం'లో వ్రాశారు. జన్మ నిచ్చిన తండ్రి ఋణమే తీర్చుకోలేనిదైతే జన్మ రాహిత్యాన్ని కలిగించే జన్మజన్మల తండ్రి ఋణం తీరేది కాదు తీర్చేది కాదు.

మనిషి సుఖపడినా దుఃఖపడినా తన ఆలోచనలతోనే. ఇతరుల ఆలోచనలను అరువు తెచ్చుకొని సుఖపడే దంటూ ఉండదు. కనుక నిత్య సుఖాన్వేషులకు బుద్ధిని శుద్ధి చేసుకోవడ మొక్కటే మార్గం. శుద్ధి పడిన బుద్ధిలోనే తప్ప గురుబోధ నిలువదు. అట్టి చిత్త నైర్మల్యాన్ని ప్రసాదించి, జ్ఞాన భిక్షను పెట్టిన గురు పరమాత్మ ఋణాన్ని శిష్యుడెన్నటికీ తీర్చుకోలేడు. దేహాలను దేవాలయాలుగా, మనస్సులను అమృత కలశాలుగా మార్చిన గురుదేవుని అనుక్షణం అనుస్మరించి, అనుదినము అనుసరించి, ప్రతి నిత్యం పూజించి, ప్రేమ మీర ఆరాధించి మనసుదీర సేవించి, భక్తితోడ కీర్తించి తమ జీవితాలనే ఒక తపస్సుగా మార్చుకున్న శిష్యులే ఈ ప్రపంచంలో ధన్యజీవులు.

తన సర్వస్వాన్ని సమర్పించిన శిష్యుడి జీవితంలో గురుదేవుడు సర్వం తానై నిలుస్తాడు. కలత పడితే కన్నీళ్ళు తుడుస్తాడు, పొరబడితే అపోహలు తొలగిస్తాడు, భయపడితే వెన్ను తడతాడు, తడబడితే చేయూత నిస్తాడు, శరణంటే కడతేరుస్తాడు. గురుశిష్యుల నడుమ ఉండేది వాడని, వీడని అనుబంధం. అది మారని, తీరని ప్రేమ బంధం. అన్ని ప్రాపంచిక బంధాల నుండి శిష్యుని విడిపించే ఏకైక బంధం. అది ఆత్మ బంధం, ఆధ్యాత్మిక బంధం, పరమ పవిత్ర బంధం. ఇది అర్థమైన వారిదే ఆనందం. అర్థం చేసుకోలేకపోవడం ప్రారబ్ధం.

అహంకారానికి దాసుడు, అరిషడ్వర్గాలకు లోబడ్డవాడు, అవరోధాలకు నిలయ మైనవాడు, అపరాధాలకే అలవాటు పడ్డవాడు శిష్యుడు. కొండంత ప్రేమ, సముద్ర మంత కరుణ, ఆకాశమంత శాంతం, భూదేవంత సహనం కలవాడు గురుదేవుడు. బిడ్డ తల్లి ఒడిలో చేరి కాళ్ళతో తన్నినా తలతో కుమ్మినా బిడ్డ అల్లరిని తల్లి మమకారం కొద్ది భరించినట్లు శిష్యుడి అజ్ఞాన చేష్టలను, అహంకార ప్రదర్శనలను గురుదేవుడు వాత్సల్యం కొద్ది సహిస్తాడు. ఏ వయసు వారైనా, ఎంతటి వారైనా గురువు దగ్గర శిష్యులు బిడ్డలాంటి వారే. బిడ్డలలో అమాయకత్వ ముంటుందే కాని కుటిలత్వ ముండదు. శిష్యుడిలో అజ్ఞాన ముండవచ్చునే గాని అహంకార ముండరాదు. ఉన్న అజ్ఞానానికి అహంకారం తోడైతే ఉద్ధరించగల ఒక్కగానొక్క ఆధారాన్ని జార విడుచుకొని శిష్యుడు అధోగతి పాలౌతాడు. అహంకారం అన్ని అనర్థాలకు మూలం. ఎవరి అహంకారం వల్ల వారే నష్టపోతారు.

గురుదేవుడిలో కరుణ కొనితెచ్చుకున్నది కాదు. ప్రయత్నించి పెంపొందించు కున్నది కాదు. ఆకాశం నుండి మేఘం వర్షించి నట్లు, గిరి శిఖరాల నుండి జలపాతం జాలు వారినట్లు నిజ శిష్యునిపై గురుకృప నిర్హేతుకంగా ప్రవహిస్తుంది. సూర్యుడిలో ప్రకాశం,

చంద్రుడిలో వెన్నెల, అగ్నిలో ఉష్ణం, నీటిలో చల్లదనం, తరువుకు ఛాయ, పూవుకు పరిమళం - ప్రకృతిలో ఇవన్నీ ఎంత సహజమో గురుదేవునిలో కరుణ అంత సహజం. జ్ఞానజ్యోతులు వెలగాలంటే, అజ్ఞాన చీకట్లు తొలగాలంటే శిష్యుడిపై గురుకృప విశేషంగా కురవాలి. అందుకే,

కరుణామయ దేవా! జై జై గురుదేవా!

అజ్ఞాన నాశక! సుజ్ఞాన పోషక! సద్గురు మహదేవా!

అంటూ, మానవాళిపై వారికున్న నిర్హేతుక కృపా విశేషాన్ని తమలో తాము నిలిచి తన్మయత్వంతో కీర్తిస్తున్నారు పుణ్యశ్లోకులైన మన పూజ్య గురుదేవులు.

తరువు ఒక్కటైనా పక్షులు పదివేలు

గురువు ఒక్కడైనా శిష్యులు వేలకు వేలు, భావికి దారి దీపాలు

ధర్మ వృక్షంలా గురువు నిలబడి ఉంటే ఆర్తిగొన్న శిష్యులు పక్షుల్లా గురువును ఆశ్రయిస్తారు. పక్షుల్ని రమ్మని వృక్షం ఎప్పుడు పిలవదు. 'వద్దు పొమ్మని' ఎవరిని వెడలగొట్టదు. ఎందరు చుట్టు మూగినా ఆనందించేది ఉండదు. ఎవరు వీడిపోయినా విచారించేది ఉండదు. వృక్షం తనకు తానుగా నిలబడి ఉన్నట్లు గురువు తనలో తాను నిలిచి ఉంటాడు. ప్రపంచంలో దేనిని పొందినా పోగొట్టుకొనేందుకే. నష్టం లేని లాభం జ్ఞాన మొక్కటే. హరి వక్షఃస్థలాన్ని సిరి అలంకరించి నట్లు గురు హృదయాన్ని జ్ఞానం అలంకరిస్తుంది. గురుదేవుని వైభవ మంతా జ్ఞానమే. గురువులోని సౌందర్య మంతా జ్ఞానమే. అది అరుదైన సంపద, అక్షయ సంపద. అట్టి అమూల్యమైన జ్ఞాన సిరిని దరిచేరిన తన శిష్యులకు పంచి ఇవ్వడమే గురుదేవుని ఏకైక లక్ష్యం. 'వేల మంది మనుష్యులలో ఏ ఒక్కడో సిద్ధి కొరకు ప్రయత్నిస్తున్నాడు. అలా ప్రయత్నించే వారిలో ఏ ఒక్కడో నన్ను యథార్థంగా తెలుసుకుంటున్నాడు' అన్నది భగవద్వాణి. చమురు లేని వత్తిని వెలిగించలేని విధంగా శ్రద్ధలేని శిష్యుడిలో గురువు జ్ఞానాన్ని దించలేడు. ఆర్తితో దరిచేరి నంత మాత్రాన శిష్యులంతా విద్యార్థులు కాలేరు. గురుకృపకు తమ కృషిని జోడించి అవిద్యను అంతమొందించుకున్న వారే అర్హత గల శిష్యులు. వారే భావితరాలకు దారి దీపాలు. గురుదేవుని వైభవానికి మచ్చుతునకలు.

దేశం కాలం మాయాజాలం సోకని నిరామయా!

అండపిండ బ్రహ్మాండంబున వెలసిన వేల్పువయా! మా భ్రాంతిని బాపుమయా!

పూర్ణబోధ స్వరూపుడు, పరమ ప్రేమరూపుడు అయిన గురుదేవుడు నిజానికి అరూపుడు. ఆకాశం వలె అనంతమైనవాడు, దేహంతో కదులుతూ ఉండినా గురుదేవుడెప్పుడూ విదేహుడే. దేశకాలాలలో కదిలే నామరూపాలే తప్ప వాటికి అధిష్ఠానమైన ఆత్మతత్త్వాన్ని మనసెప్పుడూ తెలుసుకోలేదు. ఈ ప్రపంచంలో దేనిని మనం అర్థం చేసుకున్నా మనసుతోనే అర్థం చేసుకోగలం. గురువు సత్యస్వరూపుడు. మనసు మాయా కార్యం. మిథ్య అయిన మనసు సత్యా న్నెప్పుడు తెలుసుకోలేదు. కాబట్టి యుక్తితో గురువు నెన్నడు అర్థం చేసుకోలేము. కేవలం భక్తితో అనుసరించగలం. అలా

అనుసరించేందుకు అనుకూలంగా మనస్సును సంస్కరించుకోవడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం.

బ్రహ్మ మొక్కటే సత్యం. కనిపించే జగత్తు మాయ. భ్రాంతి వలన గోచరించిన సర్పం నిజానికి రజ్జువులో లేనట్లే, మాయా రూపమైన జగత్తు బ్రహ్మములో వాస్తవానికి లేనిదే. అండపిండ బ్రహ్మాండములలో కూడా అవ్యక్త పరమాత్మ చైతన్యమే అధిష్ఠానంగా ఉంది. నామరూపాలు కేవలం ఆరోపితాలు. మాయా కార్యమై ఉండి, అనేకంగా తెలుస్తున్న ఈ జగత్తులోని నామరూపా లన్నింటిని ఒక్క గురుదేవుని నామరూప వైభవంలో విలీనం చేయగలిగితే కళ్ళ ముందు నిలిచేది సత్యము, శివము, సుందరము అయిన అధిష్ఠాన పరబ్రహ్మ తత్త్వమే. కర్మఫలాల వల్ల జీవత్వం ప్రాప్తిస్తే గురుబోధ వల్ల భ్రాంతి తొలగి శిష్యునికి బ్రహ్మత్వం సిద్ధిస్తుంది అంటూ, శ్రోత్రియ బ్రహ్మనిష్ఠుడైన సద్గురు బోధనా వైభవాన్ని ఈ చరణంలో కీర్తిస్తున్నారు పరమ పూజ్య గురుదేవులు శ్రీ సుందర యతివరేణ్యులు.

నేనే దైవము - మ్రొక్కు నీ వనుచు పలికెదరు సురులు

నీవే బ్రహ్మము - నేనే నీవని పలుకును గురుకవులు, మాకు కామధేనువులు

బుద్ధి పరిమితం, బుద్ధిలోని జ్ఞానం పరిమితం. ఇది జీవభ్రాంతిలో కొట్టు మిట్టాడే శిష్యుడి పరిస్థితి, లేక పరిమిత స్థితి. ఆత్మ అనంతం, ఆత్మ జ్ఞానం అనంతం. ఇది ప్రజ్ఞాన ఘన స్వరూపుడైన గురుదేవుని పూర్ణబోధ స్థితి. గురుదేవుని జ్ఞాన వైభవం ఆరని సూర్య ప్రకాశం వంటిది. సూర్యుడికి చిరుదీపానికి, అలకి సముద్రానికి ఉన్నంత వ్యత్యాసం గురుశిష్యుల మధ్య చోటుచేసుకొని ఉంది. కానీ, సూర్యుడిలో ఉన్నది కాంతి, దీపంలో ఉన్నది కాంతే. సముద్రంలో ఉన్నది జలము, అలలో ఉన్నది జలమే. కనుక అటు సూర్యుడికి దీపానికి మధ్య, ఇటు సముద్రానికి అలకి మధ్య ఉన్నది స్థాయీ భేదమే కాని వస్తుతః రెండూ ఒకటే. గురుశిష్యుల మధ్య ఉన్నది కూడా ఉపాధి భేదమే కానీ స్వరూపతః ఇద్దరూ ఒక్కటే. నింగినున్న దేవతలకి, నేలపైని జీవుడికి మధ్య ఉన్న ఉపాస్య ఉపాసక భేదం జన్మజన్మలలో కొనసాగేదే కాని అంతరించేది కాదు. **'తత్త్వమసి'** మహావాక్యార్థాన్ని గురువు బోధించినప్పుడు ఈశ్వరుడు - గురువు - ఆత్మ; బ్రహ్మము - జీవుడు - జగత్తు; ఉపాధి రహిత స్థితిలో ఈ మూడు ఏకము, అద్వయము అయిన సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపమే అనే అఖండ జ్ఞానం శిష్యుడికి కలుగుతుంది. కానీ 'భ్రాతా!' అని శ్రీ శంకర గురుదేవులు మానవాళిని సంబోధించినా, 'నాయనా!' అని శ్రీ సుందర గురుదేవులు శిష్యులను ఉద్దేశించి పలికినా అది వారు మనపై కురిపించే అనుగ్రహ వర్షమే కాని మన అర్హత ఎన్నటికీ కానేరదు. భోజనాన్ని చూసినంత మాత్రాన ఆకలి ఎలా తీరదో శాస్త్రాన్ని విన్నంత మాత్రాన అఖండ అద్వైతానుభూతి సిద్ధించదు. ఉపాధి భేదాలు అంతరించి

అభేద దర్శనం ప్రాప్తించనంత వరకు గురువు వద్ద అద్వైతం శిష్యుడి భావనలో నిలవవలసిందే గాని క్రియలో తొంగి చూడరాదు. జ్ఞాన క్షీరాన్ని అందించే కామధేనువులు గురువులు. మోక్ష ఫలాలను అందించే కల్పతరువులు గురువులు. అట్టి జ్ఞాన సాగరుడైన గురుదేవునిలో తను ఒక బిందువు మాత్రమే నని శిష్యు డెన్నడూ మరువరాదు.

జాతి ధనాలు కులభేదాలు తెలియని మహనీయా!

శాంతి ప్రేమలు జ్ఞాన జ్యోతులు పంచే దయామయా! చైతన్య హృదయ నిలయా!

జాతి కులభేదాలు, కలిమిలేముల వ్యత్యాసాలు అఖండ ఆత్మానంద స్వరూపుడైన గురుదేవునిలో అనూహ్యం. భేదాలు, విభేదాలు దేహాలకు మనస్సులకే గాని వాటిని దృశ్యంగా వీక్షించే ఆత్మవిదునిలో అవి దర్శనీయం కావు. తన దేహమే తనది కాదు అనుకొనే జ్ఞాని దేహస్థాయిలో ఇతరులను పరిగణింప గలుగునా? ఆత్మ అనే కడలిలో నామరూపాలు అలలు లేచిపడినట్లు కనిపించి కనుమరుగౌతూ ఉన్నాయి. అఖండము, అద్వయము అయిన ఆత్మలో సజాతీయ, విజాతీయ స్వగత భేదాలకు తావు లేదు. తన సంతతిలో తల్లి తారతమ్యాలు చూడలేనట్లు ఆత్మను దర్శించే గురుదేవుడు వ్యక్తులలో భేదాలను దర్శించలేడు. గురుదేవుడు అద్దంలాంటి వాడు. అద్దంలో నీవు చూసుకునేది నీ ప్రతిబింబాన్నే. గురుదేవునిలో నీవు దర్శించేది నీ స్వరూపాన్నే.

గురువు ప్రేమను పంచుతాడు. కానీ గురుప్రేమలోని పరమార్థాన్ని శిష్యుడు గుర్తించలేకపోతే అది అపాత్ర దానమే అవుతుంది, బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. సేద దీరుస్తూ, చేయూత నిస్తూ, పరమపదానికి శిష్యుని నడిపించటమే గురుదేవుని ప్రేమ యొక్క పరమావధి అయి ఉంది. విషయ వాసనా వడగాడ్పుల నుండి గురువు అనే ప్రేమ తురువు క్రింద సేద తీరి మోక్ష మనే పరమ పురుషార్థం వైపుకు శిష్యుడు సాగిపోవాలి.


తల్లి వంట చేసి వడ్డిస్తుంది. ఒక్కొక్క ముద్ద తినిపిస్తూ బిడ్డ ఆకలి తీరుస్తుంది. ఆకలి తీరిన బిడ్డను ఒడి చేర్చి నిద్రబుచ్చుతుంది. నిద్రలోనే బిడ్డకు హాయి ఉందని తల్లికి తెలుసు. వేదమాత స్వరూపమైన గురుదేవునిది వేయి తల్లుల ప్రేమ. గురుదేవుడు సర్వ శాస్త్రాలను సంగ్రహించి సమన్వయ పరచి, జ్ఞానసారాన్ని శిష్యుడికి అందిస్తాడు. అందించిన జ్ఞానాన్ని అంచెలంచెలుగా అనుభవంలోకి దించుతాడు. అమృత సాగరంలో ఓలలాడిస్తాడు. శిష్యుడికి అమృతత్వాన్ని ప్రసాదిస్తాడు. అట్టి శ్రీ సుందర గురుదేవుల పవిత్ర పాదపద్మాల వద్ద వారి శిష్యకోటి శతసహస్రకోటి ప్రణతులంటోంది.

జై జై గురుదేవ!

గురుదేవుడే శరణ్యము

స్వామి సుందర చైతన్యానంద

ఎవరికి ఏమి జరగాలో అది జరిగి తీరుతుంది. ఎవరికి ఏది రావాలో అది వచ్చి తీరుతుంది. సర్వం తెలిసిన సర్వజ్ఞుడు గురుదేవుడు. శిష్యులను రక్షించేవాడు, ఉద్ధరించే వాడు. అట్టి గురుదేవుడు రక్షిస్తాడు అనే ప్రగాఢ విశ్వాసంతో శిష్యుడు జీవించాలి **(రక్షస్యతీతి విశ్వాసః).** విశ్వాసం ముందు సాగరం గోష్పాద మంత అవుతుంది. ఆకాశం అరచేతిలో ఇమిడి పోతుంది. శుష్క వాదాలతో, శూన్య హృదయాలతో బ్రతుకును ఎడారిగా మార్చుకో కూడదు.



ఎక్కడున్నా, ఎలా ఉన్నా గురుభక్తి జారి పోకూడదు. ఏ పరిస్థితులలో ఉన్నా, ఏ పరిసరాలలో వసించినా, గురుభక్తి హృదయం నుండి పారిపోకూడదు. ఏది ఉన్నా, ఏది లేకపోయినా గురుభక్తి ఉంటే చాలు. అది శిష్యులను తప్పక రక్షిస్తుంది.

శివుడు కోపిస్తే మనకు ఆపదలు ఎదురౌతాయి. అంటే దాని అర్థం శివునకు కోపం ఉందని కాదు. శివుడు సర్వజ్ఞుడు. కర్మఫల ప్రదాత. మనం చేసిన కర్మలన్నీ ఆయనకు తెలుసు. ఆ కర్మలకు ఆయన ఫలితం ఇవ్వక తప్పదు. అట్టి కర్మ ఫలితంగా దుర్భరమైన పరిస్థితులు జీవితంలో ఎదురైతే, అవన్నీ కోపంతో శివుడు కల్పించాడు అని భావిస్తామే గాని అవన్నీ మన కర్మఫలాలే నని గ్రహించము. అట్టి కర్మఫలాల నుండి మనం విడి పడాలి అంటే దయామయుడైన గురుదేవుని ఆశ్రయించడమే శరణ్యము.

పాటలో లయ - గురుదేవునిలో దయ సహజ సిద్ధంగా ఉంటుంది. గంగలో ప్రవేశించిన మురికి నీరు పవిత్రం కాకుండా ఉంటుందా? గురుదేవుని ఆశ్రయించిన శిష్యులకు జీవితంలో దుఃఖం మిగులుతుందా? కర్మఫలం దుఃఖాన్ని అందించినా, అనివార్యమైన ఆ దుఃఖాన్ని నివారించుకొనే ఉపాయాన్ని గురుదేవుడు శిష్యునకు బోధించి అతనిని దుః ఖము నుండి విముక్తి చేస్తాడు. అందుచేత శిష్యులు సదా గురుమార్గం లోనే చరించాలి. ఆయన ఆదేశానికి భిన్నంగా ప్రవర్తించ కూడదు.

శ్రీ ఆదిశంకరాచార్య స్వామి కృతం

దక్షిణామూర్తి స్తోత్రం

ధారావాహిని-4

వ్యాఖ్య
శ్రీ స్వామీజీ

3 వ శ్లోకము

యస్యైవ స్ఫురణం సదాత్మక మసత్కల్పార్థగం భాసతే
సాక్షా త్తత్త్వమసీతి వేదవచసా యో బోధయ త్యాశ్రితాన్ ।
య త్సాక్షా త్కరణా ద్భవే న్న పునరావృత్తి ర్భవాంభోనిధౌ
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే ॥

యస్య = ఎవని యొక్క
సదాత్మకం = సత్తామాత్రమైన
స్ఫురణం = ప్రకాశము
అసత్ = లేనిది
కల్ప అర్థగం = కల్పించ బడినది
భాసతే = ప్రకాశింప చేయు చున్నాడో
యః = ఎవడు
ఆశ్రితాన్ = ఆశ్రితులను
సాక్షాత్ = ప్రత్యక్షముగా
తత్ = అది
త్వం = నీవు
అసి = అయి ఉన్నావు
ఇతి = అనే
వేదవచసా = వేదవాక్యము చేత
బోధయతి = బోధించు చున్నాడో
యత్ = దేనిని
సాక్షాత్కరణాత్ = ప్రత్యక్షానుభవము పొందుట చేత
భవాంభోనిధౌ = సంసార సాగరము
పునరావృత్తి = తిరిగి వచ్చుట
న భవేత్ = జరగదో
తస్మై = అట్టి
శ్రీగురుమూర్తయే = శ్రీ గురుమూర్తి అయిన
శ్రీదక్షిణా మూర్తయే = శ్రీదక్షిణామూర్తికి
ఇదం = ఈ
నమః = నమస్కారము.

భావము

ఎవని సద్రూపమైన చైతన్యము అసద్రూపమైన ప్రపంచమును చేరి దానిని ప్రకాశింప చేయుచున్నదో, ఎవరు తన నాశ్రయించిన శిష్యులకు 'తత్త్వమసి' మహావాక్యము ద్వారా అపరోక్ష జ్ఞానమును అందించు చున్నారో, ఎవరి సాక్షాత్కారమును పొందుట చేత, మరల

సంసార సాగరమున ప్రవేశించుట జరుగదో, అట్టి గురుమూర్తి యైన దక్షిణామూర్తికి నమస్కారము.

వ్యాఖ్య

అద్వితీయమైన ఆత్మతత్త్వాన్ని మొదటి శ్లోకంలో అర్థం చేసుకున్నాం. మరి మాయామయమైన జగత్తు ఎలా వచ్చింది? రాక ముందు ఎక్కడ, ఎలా ఉంది? ఎవరు ఎలా తయారు చేశారు? మొదలైన విషయాలను విశ్లేషించుకుంటూ, జగత్కారణత్వాన్ని రెండవ శ్లోకంలో అర్థం చేసుకున్నాం. ప్రస్తుతం ఈ మూడవ శ్లోకంలో సత్యాసత్యముల ఉనికి, ప్రకాశమూ రెండూ అద్వితీయ పరమాత్మయే అనే సత్యాన్ని అర్థం చేసుకుంటాం.

ప్రపంచం ఉంది. ఉన్న ప్రపంచంలో అనేక వస్తువులు, విషయాలు తెలుస్తున్నాయి. అవన్నీ మార్పు చెందుతూ, కాలంలో నశిస్తున్నాయి. కనుక అవేవీ సత్యం కావు. అసత్కల్పాలు. అంటే, మిథ్యా మాత్రాలు. సత్య రహితాలు. మరి, అలా సత్యం కానివి ఉన్నట్లు, తెలుస్తూ ఉన్నట్లు బోధ పడుతున్నాయి. అయితే, ఈ విధంగా ఉండుట (సత్తా), ఉన్నట్లు తెలియుట (స్ఫురణ) అనునవి ఎక్కడ నుండి వచ్చి అసద్విషయాలను చేరాయి? అనేది ప్రశ్న. ***సత్తా స్ఫురత్తే భావేషు కుతః ఆగత్య సంగతే?***

జగత్తులో ఉన్నవన్నీ కనుమరు గవుతున్నా, జగత్తు మాత్రము కనిపిస్తూనే ఉంది. దానికి ఆధారముందా? లేదా? సత్యం కానిది గోచరిస్తూ ఉందంటే ఏదో ఆధారం ఉండి తీరాలి. అదే సత్యము.

త్రాడు సత్యము. పాము సత్యము కాదు. త్రాడు లేకపోతే పాము లేదు. పాము ఉన్నంత మాత్రాన త్రాడు లేకుండా పోదు. కనుక త్రాడే సత్యము. పాము ఉనికికి, ప్రకాశానికి త్రాడే ఆధారము.

సర్ప భ్రాంతికి ముందు సర్పము లేదు, రజ్జువే ఉంది. రజ్జు జ్ఞానం తరువాత రజ్జువే ఉంది. సర్పము లేదు. మధ్యలో, అంటే భ్రాంతి సమయాన కూడా అక్కడ ఉన్నది రజ్జువే గాని సర్పం కాదు. మరి, భ్రాంతి సమయంలో మాత్రం సర్పం ఎక్కడుంది?

ఆదావన్తే చ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా! - ఆద్యంతముల యందు ఏదయితే లేదో అది మధ్యలో ఉన్నా లేనిదే. పాము గోచరించి నప్పుడు కూడా అక్కడ ఉన్నది త్రాడే. పాము ఉండటము, ఉన్నట్లు తెలియడము రజ్జువు ఉండటం వల్లనే. అలాగే అసత్యమైన, జడరూపమైన, వినాశకరమైన జగద్విషయాలకు అస్తిత్వం, ప్రకాశత్వం అనేది సత్యమైన

బ్రహ్మము నుండే సంక్రమించింది. ***అసత్కల్పేషు భావేషు జడేషు క్షణ నాశిషు - అస్తిత్వం చ ప్రకాశత్వం ఈశ్వరాత్ సంక్రామతి!*** కనుక, జగత్తు యొక్క అస్తిత్వం, ప్రకాశత్వం వాస్తవానికి పరమేశ్వరునిదే. ఇది జ్ఞానము. ఈ జ్ఞానము లేకపోవుటే అజ్ఞానము. కనుక జ్ఞానము అజ్ఞానము చేత కప్పబడింది. ఇదే జీవుల మోహానికి, సంసారానికి కారణము.

స్వగతే నైవ కాలిమ్నా దర్పణం మలినం యథా,

అజ్ఞానేన ఆవృతం జ్ఞానం తేన ముహ్యన్తి జంతవః॥


తన యందే ఉన్న దుమ్ము చేత అద్దము మసక బడ్డట్లు, అజ్ఞానము జ్ఞానమును కప్పి వేసింది అని మానసోల్లాసము. దుమ్మును తొలగిస్తే అద్దం ప్రకాశవంతముగా తెలియునట్లు, అజ్ఞానమును తొలగిస్తే జ్ఞానం స్వప్రకాశమై శోభిస్తుంది. అదే బోధ. 'తత్త్వమసి' వాక్యార్థ బోధ. అపరోక్ష జ్ఞానబోధ. దక్షిణామూర్తి గురుదేవుని అఖండ అద్వైత బోధ. అంటే 'తత్త్వమసి' మొదలైన వాక్యాల ద్వారా జీవేశ్వరైక్యమును స్పష్టం చేసే అద్వయ బోధ. ***తత్త్వమస్యాది వాక్యైః తయోః జీవేశ్వరయోః ఐక్యం ప్రదర్శ్యతే!***

ఇట్టి మహావాక్యోపదేశము వలన ప్రాప్తించిన జ్ఞానము దృఢమైతే, జీవుడు తిరిగి జన్మించడం అంటూ ఉండదు. మరల సంసార సాగరములో ప్రవేశించడ మంటూ జరగదు. జ్ఞాని కైవల్య ప్రాప్తిని పొంది తరించి పోతున్నాడు. ***ఏవం ప్రకాశ రూపత్వ పరిజ్ఞానే దృఢీకృతే, పునరావృత్తి రహితం కైవల్యం పదం అశ్నుతే!***

అజ్ఞానము మోహాన్ని కలిగిస్తే, మోహము జన్మలకు శ్రీకారం చుట్టింది. జ్ఞానము కలిగితే మోహము నశిస్తూ ఉన్నందున తిరిగి జన్మించడం జరగదు. ***యత్ జ్ఞానం తైః ఉపదిష్టమ్ ప్రాప్య పునః మోహం న యాస్యసి.*** గురువులు బోధించిన జ్ఞానమును పొందిన తరువాత తిరిగి మోహమును పొందుట గాని, మరల జన్మించడము గాని జరగదని అర్జునునికి శ్రీకృష్ణ పరమాత్మ గీత నాల్గవ అధ్యాయంలో బోధించాడు. అట్టి గురువులకు గురువైన దక్షిణామూర్తి గురుదేవునికి నమస్కారము.

(సశేషం)





శ్రీ శంకరాచార్య స్వామి కృతం

ధన్యాష్టకం

ధారావాహిని-4

వ్యాఖ్య
శ్రీ స్వామీజీ

4వ శ్లోకము

శ్లో॥ త్యక్త్వా మమాహ మితి బంధకరే పదే ద్వే
మానావమాన సదృశాః సమదర్శినశ్చ।
కర్తార మన్య మవగమ్య తదర్పితాని
కుర్వన్తి కర్మ పరిపాక ఫలాని ధన్యాః॥ 4

త్యక్త్వా=విడిచిపెట్టి, మమ అహం ఇతి=నాది, నేను అని, బంధకరే=బంధించునట్టి, పదే=భావములను, ద్వే=రెండు, మానావమాన సదృశాః=మానావమానములను సమంగా భావించు వారు, సమదర్శినః=సమదర్శనము చేయు వారు, కర్తారమ్=కర్త, అన్యమ్=మరొకడు, అవగమ్య=భావించి, తదర్పితాని=అతనికి సమర్పించి, కుర్వన్తి=ఆచరించు వారు, కర్మ పరిపాక ఫలాని=కర్మలను, ఫలాలను, ధన్యాః=ధన్యులు.

భావము:- బంధహేతువు లైన అహంకార, మమకారములను త్యజించి, సమదర్శనులై, మానావమానములు ప్రాప్తించి నపుడు చలించని వార్రై, సర్వకర్తా సర్వేశ్వరుడే యనెడి అవగాహనతో కర్మలను, కర్మ ఫలాలను పరమాత్మకే సమర్పించు వారు ధన్యులు.

వ్యాఖ్య

నాది - నేను

మన కెన్నో కావాలని ఉంది. కావాలనుకున్న వన్నీ కలిసి రావు. కనుక కలిసొచ్చిన వాటినే మనవిగా భావిస్తాము. ఇది **మమత్వం**. మమకారం; నాది అనే భావం.

జీవితంలో ఏది నాది? నా కున్నది నాది అవుతుందేమో గాని, నాది కావాలి అనుకున్నది నాది కాదు. ఆశించి పొంద లేనిది నాది కానపుడు, పొంది పోగొట్టుకొనేది మాత్రం నాది ఎలా అవుతుంది?

'నాది కానిది - నాది' అనే రెండిటిలో (1) ఏది నాది కాదో అది నా మనస్సులో ఉన్నా నాది కానిదే. (2) నాది ఏదో అది నాది కాకుండా పోయేందుకే ఉన్నది కనుక 'నాది' అనుకున్నది కూడా నాది కానిదే. కాకపోతే, నాది కానిది ఏదో అది కానిది అని స్పష్టంగా తెలుస్తూ ఉంది. నాది అనుకున్నది అలా స్పష్టంగా తెలియక పోయినా నాది కాదనే సత్యాన్ని స్పష్ట పరచేందుకే నాదిగా ఉంది.

ఇక ఏది నాది? **మమ** అనే దెక్కడుంది? మమత్వం అనే పదానికి అర్థ మేమిటి? దేని అర్థం దాని లోనే ఉంటుంది. ఒక దాని అర్థాన్ని మరొక దానిలో వెతకటం అర్థరహితం.

(మమత్వం, మమ - త్వం)

మమ అంటే నాది. **త్వం** అంటే నీవు. 'నాది' అనేది ఏదున్నా వాస్తవానికి అందులో ఉండేది నీవే **(త్వమేవ)**.

ఈ ప్రపంచంలో 'నాది' అని చెప్పుకోదగింది ఏదీ లేదు. మనదైతే, మన కెందుకు దూర మవుతుంది? 'ఈ దేహం నాది' అనవచ్చు. దేహం మనదైతే మన మాట వినదు ఎందుకని? మనల్ని విడిచిపెట్టి వెళ్ళడం దేనికని? మనది కానిది కనుకే మన ఇష్టానుసారం కాకుండా తన దారిన పడి తాను పోతూ ఉంది. ఇలా ఎన్ని పోతున్నా, 'నాది' అనేది పోవటం లేదు. పోయిన తరువాత కూడా 'నాది పోయింది' అంటున్నాము. 'పోయింది నాదే' అని తిరుగ తోడుతున్నాము. నీదైతే ఎందుకు పోతుంది? పోయింది నీదెలా అవుతుంది?

ఈ బంతి నాది అని బాల్యంలో గంతులేశాం. ఈ చొక్కా నాది, ఈ ఇల్లు నాది, ఈ భూమి నాది, ఈ ఆస్తి నాది, ఈ భామ నాది, ఈ బాధ నాది, ఈ ఉద్యోగం నాది, ఈ అజ్ఞానం నాది - నాది, నాది అని ఇలా చెప్పుకున్న వాటి ప్రక్కన 'కాదు - కాదు' అనే పదాన్ని ఏదో ఓనాడు జోడించే పని కూడా నాదే అనే సత్యాన్ని మనిషి గ్రహించే దెపుడో?

మనం ఈ ప్రపంచానికి ఏమీ తీసుకొని రాలేదు. అన్నీ ఇక్కడే లభించాయి. తల్లి గర్భంలో శరీరం దొరికింది. పీల్చుకొనే గాలి ఇక్కడిదే. ఉన్నది పీల్చు కుంటున్నామే గాని సృష్టించి శ్వాసించటం లేదు. అందితే సండడి, అందని నాడు శ్మశానంలో అంగడి.

ఇదంతా నా కెక్కడిది? **మమ** ఏది? ఎవరో ఇచ్చారు. ఆ ఎవరో నేను కాదు కనుక నీవు **(త్వం)**. ఇలా 'మమత్వం'లో మమ అనేది తొలగితే **త్వం** మిగులుతుంది. అన్నీ నీవే. భగవాన్! **త్వమేవ సర్వం మమ దేవదేవ.**

అన్నీ అతడివే. పరమేశ్వరుడివే. ఊపిరి నిచ్చిన వాడే ఉనికిని ప్రసాదించాడు. ఎన్నో ఇచ్చాడు. ఇస్తూ ఉన్నాడు. ఇస్తూ ఉంటాడు. మొదట్లో కేక నిచ్చాడు. ఆ తరువాత, కొంత కాలానికి విద్య నిచ్చాడు, విత్తా న్నిచ్చాడు, వనిత నిచ్చాడు, వ్యవహారం నడిపే చిత్తా న్నిచ్చాడు.

ఆయుషు నిచ్చాడు, ఆరోగ్యం ఇచ్చాడు, వ్యాధులు ఇచ్చాడు, మరణా న్నిచ్చాడు. ఎప్పుడు ఏది ఇవ్వాలో అతడికి తెలుసు. అలా జీవిత మంతా అందిస్తూనే ఉంటాడు.

'నాది' అనేది ఏముంది? అన్నీ ఆయన ప్రసాదాలే. కృతజ్ఞతతో బ్రతకటమే మన కర్తవ్యం. హోటల్‌లో కొన్ని నిముషాలు కుర్చీలో కూర్చుంటాము. సినిమాలో కొన్ని గంటలు కుర్చీలో కూర్చుంటాము. ఇంట్లో అయితే, రోజులు, లేదా సంవత్సరాలు. అంతే. ఏది సొంతం? అంతా మనస్సు లోనే ఉంది. నిజం చెప్పాలంటే మనస్సు కూడా సొంతం కాదు. అదీ లభించిన ప్రసాదమే.

అహం భావన

నేను పరిమితమైన వాణ్ణి **(పరిచ్ఛిన్నోహం)** అనే భావన ఉన్నంత వరకు **'అహం'**

భావన ఉంటుంది. అహం భావన దేహము నందు కల్పించబడ గానే నేను దేహము **(దేహోఽహం)** అనే భావము ఏర్పడుతుంది. ఇదే దేహాత్మ భావము. ఇదే జీవత్వము. అహం భావన లేదా జీవ భావనయే మమత్వానికి దారి తీస్తుంది.

'మమ' అనేది ఇదం భావన. **'ఇదం'** భావనలు **'అహం'** భావముపై ఆధారపడి ఉంటాయి. **'అహం'** భావన ఉన్నంత వరకు **'మమ'** భావన పోదు. ఈ రెండు ఒక విధంగా చెప్పాలంటే అన్యోన్యాశ్రయత్వం కలిగి ఉన్నాయి.

తత్త్వ విచారము ద్వారా తాను దేహం కాదని గ్రహించి, ఆత్మే తాను అని ఎరిగిన తత్త్వవిదుడు నాది - నేను **(మమాహ మితి)** అనెడి భావములను త్యజిస్తాడు.

మానావమానములు

గౌరవాలు - గుర్తింపులు, అవమానాలు - అభియోగాలు ఎవరి కైనా తప్పవు. అవి ఎప్పుడైనా రావచ్చు. ఎవరి నుండైనా రావచ్చు. ఒక వ్యక్తి మరొక వ్యక్తిని గౌరవించటం లేదా అగౌరవ పరచట మనేది అలా చేసే వ్యక్తి యొక్క సంస్కారానికి సంబంధించి ఉంటుంది.

ఇతరు లిచ్చే గౌరవాలను పొందటం మాన మైతే, అగౌరవాలను అందుకోవటం అవమానము. మానావమానాలు ఇతరులపై ఆధారపడి ఉంటాయి కనుక ఎప్పుడు ఎలా ఉంటాయో తెలియదు. విలువలు మారుతూ ఉంటే వెలుగులు ఆరుతూ ఉంటాయి.

ఈ రోజుల్లో ముఖ్యంగా మానావమానాల రూపురేఖలే మారి పోయాయి. సన్మానాలు చేసేందుకు సంస్థలే వెలిశాయి. బహుమతి ప్రదానాలు కూడా బరువులతో నిండి పోయాయి. అవార్డులు - రివార్డులు అయితే ఇక చెప్పవలసిన పని లేదు. ఇవన్నీ సన్మానా లవుతాయా? నిండని కుండలు కలిసి చేసుకొనే పండుగ లవుతాయి గానీ.

ఇక విమర్శలు, అభియోగాలకు అవధులే లేవు. ఎవరు ఎవర్నైనా విమర్శిస్తారు. విమర్శించే అర్హత ఏమిటో ఆలోచించరు. విమర్శలో పస ఉందో లేదో కూడా తెలియని అజ్ఞానము. పైగా, పైసలకు అమ్ముడుపోయి ఎవర్నైనా తూలనాడేందుకు, విమర్శిం చేందుకు, అవమాన పరచేందుకు కూడా వెనుకాడని దుష్టులు సంచరించే సమాజం దినదినాభివృద్ధి చెందుతున్న రోజులు వచ్చాయి.

అన్యు లిచ్చే గౌరవాలపై ఆధారపడి తృప్తి చెందేవారు, అన్యులు చేసే విమర్శలను, చూపే అగౌరవాలను గాంచి కలత చెందేవారు సుఖపడ లేరు. కృతార్థులు కాలేరు.

మన మేమిటో మనం మదింపు వేసుకోలే నపుడు అన్యుల అభిప్రాయాలకు తల వంచి జీవించవలసి వస్తుంది. వివేకి ఆత్మావలోకనం కలిగి యుంటాడు. అన్యుల అభిప్రాయాల ప్రభావం అతనిపై ఉండదు **(మానావమానయోః తుల్యః సమః నిర్వికారః)**

సమదర్శినః

సమంగా చూచు వారు సమదర్శినులు. సమము అంటే బ్రహ్మము అని కూడా అర్థము. బ్రహ్మమునే సర్వత్ర దర్శించు వారు అని భావము.

బ్రహ్మము సర్వగతం. మట్టిపాత్రలను తెలిసిన వారు పాత్రలు గోచరిస్తున్నను మట్టిని విస్మరించనట్లు, సమదర్శినులు సర్వత్ర సమమైన బ్రహ్మమునే దర్శిస్తూ ఉంటారు.

'సమ దర్శనం' అనే వాక్యాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. 'దర్శనం' అంటే చూడట మని, కళ్ళతో చూడట మనే అభిప్రాయమే చాలా మందికి ఉంది. ఇదే లేని పోని అయోమయాన్ని సృష్టిస్తూ ఉంది.

'స్వామిజీ! మట్టి పాత్రలు నామరూపాలు. మట్టే సత్యము. జగత్తు నామరూపాలతో ఉంది. బ్రహ్మమే సత్యము అని వేదాంతం చెబుతూ ఉంది. కాని, మట్టి పాత్రల్ని చూచే సమయం లోనే మేము మట్టిని కూడా చూడ గలుగుతూ ఉన్నాము. కాని, జగత్తును చూచేటప్పుడు మేము జగత్తును చూస్తున్నామే గాని బ్రహ్మమును చూడలేక పోతున్నాము. బ్రహ్మము సర్వగత మైనా మే మెందుకని చూడలేక పోతున్నాము?' అని ఒక ముముక్షువు ప్రశ్నించాడు. 'చూడాలని భావించటం వల్లనే నీవు చూడలేక పోతున్నావు' అని నేను సమాధాన మిచ్చాను.

బ్రహ్మము చూడబడేది కాదు. బ్రహ్మము నీ చేత చూడబడితే దృశ్య మౌతుంది. జడ మవుతుంది. దృశ్యమైన బ్రహ్మము, ద్రష్టకు, దర్శనానికి వేరుగా ఉంది. ఇక బ్రహ్మము సర్వగత మెలా అవుతుంది? జ్ఞాతృ జ్ఞేయముల ఏక రూపమే బ్రహ్మము. ద్రష్ట, దర్శన, దృశ్యముల ఏకరూపమే బ్రహ్మము. కనుక బ్రహ్మము తెలియ దగినదే గాని దర్శింప దగినది కాదు. చూచే వాని స్వరూపమే బ్రహ్మము **(అహం బ్రహ్మాస్మి).** కనుక ద్రష్ట యొక్క సత్య స్వరూపమే బ్రహ్మము. కనుక బ్రహ్మము చూడబడేది కాదు. చూచేవాడు తానే బ్రహ్మ మని ఎరుగుటయే బ్రహ్మ దర్శనము **(దృగేవ న తు దృశ్యతే).**

చేసే వాణ్ణి చూచే వారు


మన కున్న వన్నీ పరమాత్మ ప్రసాదాలు. వినియోగమే మన కార్యము. గొప్ప గొప్ప ఆలోచనలు మనం చేయవచ్చు. ఆలోచించే శక్తిని అతడు ప్రసాదించాడు. గొప్ప కార్యాలు మనం ఆచరించ వచ్చు. ఆచరించే శక్తిని ఆయన అనుగ్రహించాడు. ప్రాణం ఉంటేనే ఏదైనా సాధించగలం. కాని, ప్రాణం కూడా ఆయన ప్రసాదమే.


ఉన్నది ప్రసాదము. రానున్నది ప్రసాదము. ఏది వచ్చినా ప్రసాదమే. మ్రింగేదే ప్రసాదం కాదు; మ్రింగ లేనిది కూడా ప్రసాదమే. పొంగలి, పులిహోర మాత్రమే ప్రసాదం కాదు; విభూతి, కుంకుమ కూడా ప్రసాదమే.


(24వ పేజీ చూడుము)


మహారాజ పోషకులు
(రూ.10,000/-)


శ్రీమతి ఎస్.కృష్ణవేణి
చిత్తూరు



శ్రీ బి.అంజయ్య
హైదరాబాద్


శ్రీ సి.ఆర్.ఆంజనేయులు
హైదరాబాద్


శ్రీ డి.ఆర్.రావు
హైదరాబాద్


శ్రీ జి.ప్రతాప్ కాశ్యప్
హైదరాబాద్



శ్రీమతి జె.చంద్రకళ
హైదరాబాద్


చి॥ జె.అనంత
హైదరాబాద్



శ్రీ జె.కృష్ణమూర్తి
హైదరాబాద్


శ్రీ కె.కిషన్ రావు
హైదరాబాద్


శ్రీమతి జి.పద్మ
హైదరాబాద్



శ్రీ జి.భిక్షపతి
హైదరాబాద్


శ్రీమతి కె.హేమలత
శ్రీ కె.సత్తయ్య
హైదరాబాద్


శ్రీ వై.అవినాశ్ రెడ్డి
హైదరాబాద్



సుందర సత్సంగ్
వరంగల్


శ్రీ కె.రమేశ్
హైదరాబాద్



శ్రీ ఎల్.వెంకటరావు
హైదరాబాద్

మహారాజ పోషకులు
(రూ.10,000/-)



సుందర సత్సంగ్
రాజమండ్రి
రూ.24,000/-


శ్రీమతి బి.హైమావతి
శ్రీ బి.భాస్కర్
హైదరాబాద్


శ్రీమతి కె.శోభారాణి
కర్నూలు


స్వాధ్యాయ మాతృమండలి
మల్కాజ్‌గిరి
రూ.16,726/-


శ్రీమతి జి.సత్యవతి
హైదరాబాద్


శ్రీ జి.వి.రమణారెడ్డి
హైదరాబాద్



శ్రీమతి డి.అరుంధతి
నిజామాబాద్



కుమారి ఎ.అనుష్క
హైదరాబాద్



సుందర సత్సంగ్
మల్కాజ్‌గిరి



శ్రీమతి కె.కవిత
హైదరాబాద్


శ్రీమతి కె.వి.పద్మ
హైదరాబాద్


శ్రీ సి.హెచ్.గౌరయ్య
హైదరాబాద్


శ్రీ ఎమ్.హనుమంత రెడ్డి
హైదరాబాద్


శ్రీమతి జి.శశికళ
శ్రీ జి.లక్ష్మణరావు
హైదరాబాద్


డా॥ శ్రీ సి.హెచ్.మోహన్‌రావు
సికింద్రాబాద్


శ్రీమతి కె.లక్ష్మి
ఆదిలాబాద్

(21వ పేజీ తరువాయి)

రుచికర మైనవే లభించాలని భావించటం ప్రసాద మనస్తత్వం కాదు; లభించినవి ఏవైనా రుచికరంగా ఉండుటయే ప్రసాద మనస్తత్వము. దీని వలన కర్మఫల త్యాగము సాధ్య పడుతుంది. ఆ తరువాత కర్మ త్యాగము జరుగుతుంది.

కర్మ చేసేవాడు కర్త. కర్త ఉంటేనే కర్మ సాధ్యము. కర్మాచరణంలో ఫలం అనివార్యం. ఫలం ఇష్టఫలం కావచ్చు; అనిష్టఫలం కావచ్చు; మిశ్రమ ఫలం కావచ్చు. కర్త ఉన్నంత వరకు ఫలానుభవం తప్పదు. ఫలాలను ప్రసాదంగా స్వీకరించ వచ్చు. తద్వారా భోక్తను నిరాకరించగలమే గాని కర్తను నిర్మూలించ లేము. కర్మాచరణంలో ఈశ్వరుని దర్శించి నపుడే కర్తృత్వం నుండి బయటపడగలం. 'మీరు బాగా గానం చేశారు' అని ఇతరులు పొగడ గానే మన మనస్సు గంతు లేస్తుంది. కర్త పైకి లేస్తాడు.

'అందరికీ గొంతు లున్నాయి. పాడే గాత్రాన్ని పరమాత్మ నాకు ప్రసాదించాడు'; అనే భావన రాగానే మన వైభవ మంతా పరమాత్మ వైభవ మౌతుంది. ఆ క్షణంలో మన కంఠము కృష్ణుని చేతిలో మురళి వలె అనిపిస్తుంది. మన బుద్ధి కర్తృత్వ కూపంలో కూరుకు పోకుండా ఆనందాకాశంలో విహరిస్తుంది.

నాహం కర్తా హరిః కర్తా

'నేను కర్తను కాను. హరియే చేస్తున్నాడు' అనే భావన మెరుస్తుంది. ఆ మెరుపులో నీవు చేసే వాడివి కాకుండా, చేసే వాడిని చూచే వాడివి అవుతావు.

ఈ విధంగా కర్మలను, కర్మ ఫలాలను పరమాత్మకు సమర్పించి, సర్వ కర్తా సర్వేశ్వరుడే అని భావించి, సమదర్శనులై, బంధహేతువు లైన అహంకార, మమకారము లను త్యజించి, మానావమానాలలో చలించని కృతార్థులు ధన్యులు.

(సశేషం)

జీవన కళ

స్వామి సుందర చైతన్యానంద


అలసిన బాటసారికి చెట్టు నీడ నిస్తుంది.
పూలు రాల్చి అతిథిని గౌరవిస్తుంది.
పండ్లు పెట్టి విందు చేస్తుంది.
ఒకరికి సహకరించేందుకు ఉంది బ్రతుకు అంటుంది తరువు.
ఇదియే తరువు నేర్పిన బ్రతుకు తెరువు.
స్వామిజీ! మీ బోధలతో మా బాధలను
మరచి పోయాం. హాయిగా ఉన్నాం.
అని కొందరు పలికి నపుడు
పిలిచినట్లు వచ్చి చెట్లు నా కళ్ళ ముందు నిలుస్తాయి.
మెల్లగా ఊగుతాయి. నా హృదయాన్ని చల్లగా ఊపుతాయి.

ఓ కథ చెప్పనా!

స్వామి సుందర చైతన్యానంద

మరపు మనిషిని మరువదు

ఇద్దరు స్నేహితులు ఉండేవారు. ప్రతి రోజు వారు ఉభయులూ కలసి మాట్లాడుకోకుండా నిద్రపోరు. ఒకనాడు ఒకడు మరొకనితో, మిత్రమా! నువ్వు నా నుండి యోగవాసిష్ఠము అనే గ్రంథమును తీసికొనిపోయి ఆరు నెలలైంది. ఇంకా చదవలేదా? నువ్వు పూర్తి చేసి ఉంటే, అది నేను మళ్ళీ చదవాలి అనుకుంటున్నాను అన్నాడు.



అరెరె! ఈ రోజు కూడా అనుకున్నా, తెచ్చి ఇచ్చేద్దా మని. చదవడం పూర్తి అయి నెలరోజు లైంది. రోజూ తెద్దామని అనుకుంటూనే మరచిపోతున్నా. రేపు తప్పక తెచ్చి ఇస్తాను అన్నాడు. రోజూ అలాగే, అలాగే అంటూ వెళ్ళడం. మరునాడు అలాగే మరచిపోయి రావడం.

ఒకనాడు, మిత్రమా! నీకు మరపు కాస్త ఎక్కువలా ఉంది. రోజూ ఇలాగే మరచి పోతున్నావు. రేపు నువ్వు మరచి పోకుండా నే నొక పని చేస్తాను అని చెప్పి, మిత్రుడి ఉత్తరీయం కొంగు చివర ఒక చిన్న రాయిని ఉంచి ముడి వేశాడు పుస్తకం ఇచ్చిన మనిషి. 'చాలా బాగుంది. ఇక నేను మరచిపోయే ప్రసక్తే లేదు' అని చెప్పి వెళ్ళాడు ఆ మతిమరపు మనిషి.

మరునాడు ఇంటి నుండి బయలుదేరుతూ ఉత్తరీయాన్ని భుజాన వేసున్నాడు. కొంగు చివర నున్న రాయి భుజానికి తగిలింది. వెంటనే భార్యను పిలిచి, నా ఉత్తరీయంలో రాయి కట్టింది నువ్వేనా? దేని కోసం? అని అడిగాడు. నేను కాదండీ! నిన్న మీరు మీ స్నేహితుడి ఇంటికి వెళ్ళారు కదా! బహుశ అతడే మైనా కట్టాడేమో! అన్నది అర్ధాంగి.

అయితే, కావచ్చు అనుకుంటూ తొందర తొందరగా మిత్రుడి ఇంటికి వచ్చి, మిత్రమా! నా ఉత్తరీయంలో రాయి కట్టింది నువ్వేనా? అని అడిగాడు. ఆ మిత్రుడికి ఏం చెప్పాలో అర్థం కాలేదు.

మరపు మనిషిని మరువదు. విడువదు. వెన్నంటే ఉంటుంది.

(27వ పేజీ చూడుము)

అక్షర నీరాజనం

శ్రీ జొన్నవిత్తుల యజ్ఞనారాయణ శాస్త్రి
లెక్చరర్ (సంస్కృతం), హైదరాబాద్

లోకమునందు నే నొకడ జోగివలె న్భువితిర్గుచుండగా
వ్యాకులపాటునొంది మిము గాంచితి చూచిన వెంటనే ప్రభో ।
వ్యాకృతి లేని బాసలకు బాసట సంస్కృత బాసనాయనన్
మంకును వెల్వరించుచు కనంబడె మీదు మహాత్మ్యమే సుమా॥


డెందమునందు సంతసము దేవుని సన్నిధియందు భక్తియున్
హైందవ ధర్మమందు తమదైన మనోవికాసమున్నదా
సందడి హెచ్చుచుండ బుధసంద్రము నందున శిష్య బృందముల్
తంద్రత లేకయుందురనగా నది మీదగునాసరాకదా॥

దేవునిబాస సద్వేదవు తెల్గున సెప్ప మహాపురాణముల్
ఆ వసుదేవు సూనుడగు కృష్ణుని గాధయు రాముగాధయున్
దీవెనలౌచు పర్వనవి దీనజనావళికి నుత్సవంబుగా
ఆవలి మొన్న పండితులు గాసట బీసటగాగ సెప్పగా ॥

ఆశ్రమమంచు, సుందరుని గానము విందుమటంచు కొందరున్
ఆశ్రమ మందె యుండు గిరిధారి నివాసమటంచు కొందరున్
ఆశ్రయ మంద వచ్చెదరు బాపికొనన్ దమ దుఃఖ సంతతుల్
ఏశ్రమ లేకయు స్జనులు వేగమెదీవెనలంద మీదయన్ ॥

కవులు గారు మీరు కావ్యాత్మకులె గాని
పండితులు గారు గానోపు శాస్త్రవేత్త
పౌరాణికులు గారు వ్యాసరాయరె మీరు

గంధర్వులే గారు గేయస్రష్టలు గాని
శృంగార రసధునీ పరిపక్వత యె లేదు
తిరిపెంబులై ధరణి మసలుచుంట ॥



ఇన్ని కళలున్న మేమెట్లు మిమ్ము గాంతుమొ
దైవజ్ఞులై మీరిట్లు వెలయుచుండ
లోకసంగ్రహ దీక్షతో నిగ్రహింపకు మంచు
మీ యనుగ్రహానికై నా నిరీక్ష ॥

మహానంద సంధాయక స్స్యాత్ వృషాబ్దః
శ్రియంచాప్యనన్తాం సదద్యాత్ సదావః ।
మహారోగ్య సంపాదక శ్శాన్తి దాతా
భవేత్కీర్తిదః తుష్టి పుష్టి ప్రదాతా ॥

స్వస్త్యస్తు చైతన్య సుందర స్వామినే
స్వస్త్యస్తు చాద్వైత బోధకాయ
స్వస్త్యస్తు చైతిహ్య వ్యాఖ్యానదీక్షాయ
స్వస్త్యస్తు శ్రీపరాశరస్యారసాయ ॥

(25వ పేజీ తరువాయి)

మోహం వల్ల కార్యాకార్య వివేకము పూర్తిగా క్షీణిస్తుంది కనుక స్మృతి జ్ఞానము నశిస్తుంది. స్మరణ శక్తి ఉండదు. సాధారణంగా జ్ఞాపకం పెట్టుకోవలసిన వాటిని జ్ఞాపకం పెట్టుకోవడము, మరచి పోవలసిన వాటిని మరచి పోవడము చిత్తము యొక్క సహజ లక్షణము.

స్మృతి విభ్రమము జరిగిన వాళ్ళు జ్ఞాపకం పెట్టుకో వలసిన వాటిని మరచి పోతూ ఉంటారు. మరేం చేస్తుంటారు? చేసేందుకు ఏమీ లేదు కనుక, మరచి పోవలసిన విషయాల్ని నెమరు వేసుకుంటూ ఉంటారు. అంటే, స్మృతి చెడిన వారికి అనవసరమైన వన్నీ అవసరాలుగా తెలుస్తూ ఉంటాయి అని అర్థం.



శ్రీ సద్గురవే నమః



స్వామి సుందర చైతన్యానంద

ఆత్మజ్ఞానము అనేది సమాచారం కాదు. సదాచారమూ కాదు. ఆత్మ స్వరూపానికి సంబంధించిన జ్ఞానము. కనుక ఆచార్యుని ద్వారానే పొందాలి. కనుక ఈ దశలో శ్రద్ధ ప్రముఖ స్థానాన్ని వహిస్తూ ఉంది.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

అనేది ప్రశస్తమైన వచనం. జ్ఞానార్జనలో ప్రధానమైంది. గురుబోధను అందరూ వింటారు. శ్రద్ధావంతులే గ్రహించగలరు. **(శ్రద్ధయా వస్తు ఉపలభ్యతే).**

గురుదేవుడు

అంతఃకరణ శుద్ధి కలిగిన శిష్యునికి గురువు ప్రమాణాన్ని అందిస్తున్నాడు. 'గు' అంటే చీకటి. 'రు' అంటే నిరోధించువాడు. అజ్ఞాన చీకట్లను పోగొట్టేవాడు అయినందున ఆచార్యుడు 'గురు' శబ్దవాచ్యు డయ్యాడని గురుగీత నిర్ణయించింది.

చీకట్లో ఉన్న వస్తువు లేనిది కాదు. ఉన్నట్లు తెలియనిది. ప్రకాశంలో స్పష్టంగా ఉన్నట్లు తెలిసేది. అలాగే జ్ఞాన ప్రకాశంలో ఆత్మకు సంబంధించిన అంధకారం దూరం కాగా, ఆత్మ స్వప్రకాశమై శోభిస్తుంది. ఇట్టి జ్ఞానాన్ని గురువు అందిస్తాడు.

సర్వార్థాన్ గృణాతీతి గురుః

సర్వ అర్థములను వచించి శ్రోతను ఉద్ధరించేవాడు కనుక ఆచార్యుడు గురువు. దేవుడు ఆయనకన్నా వేరు కాడు కనుక ఆయన గురుదేవుడు.

దయామయుడు

ముముక్షువు శిష్యుడై గురువును సమీపిస్తాడు. అర్థిస్తాడు. ప్రార్థిస్తాడు. గురువు బోధిస్తాడు. గురువులో జ్ఞానమే కాదు; దయ కూడా ఉండాలి. శిష్యులపై దయలేని గురువు శ్రమించి బోధించలేడు.

ఆయన దయకు కారణం లేదు. అహేతుకంగా ఉంది. గురువు పూర్ణ పురుషుడు. మన నుండి ఏమి ఆశించి దయ చూపాలి? కనుక ఆచార్యుడు **'అహేతుక దయాసింధువు'** అని కీర్తిస్తూ ఉంటాము. అదే ఆచార్యుని దయ. గురుకృప.

దయామయుడైన గురుదేవుడు

ఆచార్యుడు జ్ఞానరూపుడు. దయామయుడు. బ్రహ్మనిష్ఠుడు. బ్రహ్మవిదుడు బ్రహ్మనిష్ఠుడే. కాని, దయ, గురుత్వ మనే రెండు విశేషణాలు ఉపయోగించటం బ్రహ్మవిదుని విషయంలోనే జరుగుతుంది.

దయాలుం - గురుమ్ (దయాసింధుత్వ - గురుత్వే) ఏత ద్విశేషణ ద్వయం యత్ర సంభవతి తం ఆహ బ్రహ్మ విదుత్తమః ఇతి!

బ్రహ్మనిష్ఠుడు, దయామయుడైన గురుదేవుడు రాగద్వేషముల నుండి పూర్తిగా విడిపడి యున్నాడు. కనుక ఆయన శాంతమూర్తి. ప్రశాంతమూర్తి. కనుక గురునిలయం ప్రశాంత సదనం.

గురుసేవ

గురువును సేవించాలి. మన సేవలు గురువుకు అవసరమని కాదు. మనలో అహంకారము తలెత్తకుండా ఉండటానికి గురుసేవ అమృతమయము. అట్టి గురువును **సమారాధ్య - సమ్యక్ ఆరాధ్య ఇతి,** చక్కగా సేవించి ఆత్మ స్వరూపమును ఆ పవిత్ర సన్నిధిలో విచారం చేయాలి. **(స్వరూపం మత్యా విచార్య).** తన స్వరూపమును బుద్ధిచే చింతన చేయాలి. ఇలా విచారించిన పిదప ఏ తత్త్వమును తన స్వరూపముగా తెలుసు కొంటున్నాడో అది పరం. నిత్యం. బ్రహ్మము. అదియే నీవు. అదియే నేను.

గురువులు బోధించవచ్చు. బోధించేవా రందరు గురువులు కారు. గురువులు బోధించినా వినేవా రందరు శిష్యులు కారు. శ్రోతలు కావచ్చు. శిష్యులు శ్రోతలే. కాని, శ్రోతలందరు శిష్యులు కారు.

శిష్యులకే ఆచార్యుడు గురువు. తన బిడ్డలకే వ్యక్తి తండ్రి. ఉపాధ్యాయుడు కూడా విద్యార్థులను తండ్రిలాగ చూసుకోవచ్చు. కాని, వాస్తవానికి వారు తన బిడ్డలు కారు. బిడ్డల లాంటివారు కావచ్చు.

గురుశిష్యుల మధ్య ఉండేది అజ్ఞాన బంధం కాదు. పవిత్ర సంబంధం. అది ఇరువురిలోను స్పష్టంగా తెలుస్తుంది. బోధించటంలో గురువులో పవిత్రత తెలుస్తుంది. సేవించటంలో శిష్యునిలో స్పష్టంగా కనిపిస్తుంది.

గురుసేవలో ఉన్నాం. ఆచార్య సేవలో తరించిపోతున్నాం అని అందరూ అంటూ ఉంటారు. దీనికి కొలతబద్ద ఎక్కడుంది? ఎవరికి వారే ప్రమాణం. ఎవరి మనస్సు వారికే కొలతబద్ద.

(1) గురువు బోధించిన విషయం సువిదితంగా ఉండాలి. (2) రజోగుణంతో రాతిబండలా ఉన్న మనస్సు వెన్నలా మెత్తబడాలి. ఈ రెండు ఎవరికి వారిలో గోచరించ గలిగితే, తాము చేస్తున్న గురుసేవ దారి తప్పటం లేదని గుర్తించవచ్చు.

ఏది ఏమైనా గురుసేవ అనేది మనల్ని మనం ఉద్ధరించుకోవటానికే గాని, గురువుకు సేవ చేశా మనే అహంకారాన్ని పెంచుకొనేందుకు కాదు అనేది శిష్యులైన ముముక్షువులు గుర్తించాలి.

గురుపూర్ణిమ పర్వదిన సందర్భమున సద్గురు వైభవమును వర్ణిస్తూ శాస్త్రం ప్రసాదించిన అందమైన కొన్ని శ్లోకాలను గురుబిడ్డలకు అందిస్తున్నందుకు సంతోషిస్తున్నాము.

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥ 1

భావము:- గురువు సృష్టికర్తయైన బ్రహ్మ. గురువు స్థితికర్త యైన విష్ణువు. గురువు లయకర్త యైన మహేశ్వరుడు. గురువు బ్రహ్మమే. అట్టి గురువుకు వందనము.

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగన సదృశం తత్త్వమస్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమల మచలం సర్వధీ సాక్షి భూతం
భావాతీతం త్రిగుణ రహితం సద్గురుం తం నమామి ॥ 2

భావము:- బ్రహ్మానంద స్వరూపుడు, పరమ సుఖమును ప్రసాదించువాడు, కేవలము జ్ఞానస్వరూపమైనవాడు, ద్వంద్వములకు అతీతుడు, ఆకాశరూపుడు, తత్త్వమసి మొదలైన మహావాక్యములకు లక్ష్యమైనవాడు, అద్వయుడు, నిత్యుడు, పరిశుద్ధుడు, చలన మెరుగనివాడు, సర్వ సంకల్పములకు సాక్షియైనవాడు, భావములకు అతీతుడు, గుణాతీతుడు, అయిన సద్గురువును నమస్కరించుచున్నాను.

శ్లో॥ గుకార శ్చాంధకారస్తు రుకార స్తన్నిరోధకృత్
అంధకార వినాశిత్వా ద్గురు రిత్యభిధీయతే ॥ 3

భావము:- గుకారము అనగా చీకటి (అజ్ఞానము). చీకటిని పోగొట్టే ప్రకాశము రుకారము (జ్ఞానము). అజ్ఞానాంధకారమును దూరము చేయువాడు గురువు అని పిలువబడినాడు.

శ్లో॥ అజ్ఞాన తిమిరాన్ధస్య జ్ఞానాంజన శలాకయా
చక్షు రున్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః 4

భావము:- నేత్ర రోగముచే కళ్ళు కనిపించని వానికి, కాటుకను పెట్టి దృష్టిని సరిచేయటం ఎలా జరుగుచున్నదో, అలాగే అజ్ఞాన మనెడి కంటి జబ్బును జ్ఞానము అనెడి కాటుక ద్వారా నయం చేసే గురుదేవునకు నమస్కారము.

శ్లో॥ అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః ॥ 5

భావము:- ఈ చరాచర జగత్తు ఏ అఖండ పరబ్రహ్మము వలన వ్యాపించి యున్నదో అట్టి "తత్పద" వాచ్యుడైన పరమాత్మను ఎవరు దర్శించిరో అట్టి గురుదేవునకు నమస్కారము.

శ్లో॥ స్థావరం జంగమం వ్యాప్తం యత్కించి త్సచరాచరమ్
త్వం పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః ॥ 6

భావము:- ఈ చరాచర జగత్తులో ఏది వ్యాపించి యున్నదో అట్టి 'త్వం' పద వాచ్యుడైన పరమాత్మను ఎవరు దర్శించిరో అట్టి గురుదేవునకు నమస్కారము.

శ్లో॥ చిన్మయ వ్యాపితం సర్వం త్రైలోక్యం స చరాచరమ్
అసిత్వం దర్శితం యేన తస్మై శ్రీగురవేనమః ॥ 7

భావము:- చరాచరములైన ముల్లోకములు ఏ చిద్రూప చైతన్యముచే వ్యాపింపబడినవో, 'అసి' పద నిర్దేశము అని అది ఎవనిచే దర్శింపబడినదో అట్టి గురుదేవునకు నమస్కారము.

(5, 6, 7 శ్లోకాలు తత్త్వమసి వాక్యము యొక్క లక్ష్యార్థము గురుదేవుడే అని నిర్ణయిస్తున్నాయి)

శ్లో॥ జ్ఞాన శక్తి సమారూఢః తత్త్వమాలా విభూషితః
భుక్తి ముక్తి ప్రదాతాచ తస్మై శ్రీగురవేనమః ॥ 8

భావము:- ఆత్మజ్ఞాన స్వరూపుడు, వేదాంత వాక్యము లనెడి పువ్వులచే శోభించు మాలికను అలంకారముగా ధరించినవాడు, భుక్తి ముక్తులను ప్రసాదించువాడు అయిన శ్రీ సద్గురు దేవునకు నమస్కారము.

శ్లో॥ ఏక ఏవ పరో బంధుః విషమే సముపస్థితే
గురు స్సకల ధర్మాత్మా తస్మై శ్రీగురవేనమః ॥ 9

భావము:- ఆపదలు సంభవించినపుడు సకల ధర్మ స్వరూపు డగు ఏ మహితాత్ముడు అప్పుడై ప్రకాశిస్తున్నాడో అట్టి గురుదేవునకు వందనములు.

శ్లో॥ మన్నాథః శ్రీజగన్నాథో మద్గురుః శ్రీ జగద్గురుః
మమాత్మా సర్వభూతాత్మా తస్మై శ్రీగురవేనమః ॥ 10

భావము:- నా నాథుడైన గురుదేవుడే జగన్నాథుడు. నా గురుదేవుడే జగద్గురువు. నా ఆత్మగా భాసించే నా గురుదేవుడే సర్వభూతములలో సచ్చిదానందుడై శోభించువాడు. అట్టి శ్రీ గురు దేవునకు నమస్కారము.

శ్లో॥ య స్మా త్పరతరం నాస్తి నేతి నేతీతి వై శ్రుతిః
మనసా వచసా చైవ సత్య మారాధయే ద్గురుమ్ ॥ 11

భావము:- ఎవరి కంటే శ్రేష్ఠమైనది "లేదు - లేదు" (ఇది కాదు - ఇది కాదు) అని వేదము నిరూపించుచున్నదో అట్టి సత్యరూపుడైన శ్రీగురుదేవుని మనసా, వాచా త్రికరణ శుద్ధిగా సేవించాలి.

శ్లో ॥ హృదంబుజే కర్ణిక మధ్య సంస్థే
సింహాసనే సంస్థిత దివ్యమూర్తిమ్ ।
ధ్యాయే ద్గురుం చంద్రకలా ప్రకాశం
సచ్చిత్సుఖాభీష్ట వరం దధానమ్ ॥ 12

భావము:- హృదయ పద్మము నందలి సింహాసనము నధిష్ఠించి యున్న దివ్యమూర్తి, చంద్ర రేఖ వలె ధవళ వర్ణ శోభితుడు, ప్రకాశ స్వరూపుడు, సచ్చిదానంద మూర్తి, వరించిన వరాలను అనుగ్రహించువాడు అయిన శ్రీ గురుమూర్తిని ధ్యానించవలెను.

మరో దారి లేదు

స్వామి సుందర చైతన్యానంద


నేర్చినవి ఎన్నో! కాని
అవి బాధల్ని తీర్చినవి కావు. బ్రతుకును తీర్చి దిద్దినవీ కావు.
భయాల్ని బుద్ధికి రుద్దినవే కాని శాంతిని హృదయానికి అద్దినవి కావు.
బుద్ధి వికసనమే గాని హృదయ విలసనము లేదు.
ఉపశమనమే గాని ప్రశమనము కాదు.
ప్రసిద్ధమే గాని సిద్ధి లేనే లేదు.
అన్నీ ప్రలోభాలే గాని నిజలాభాలు లేవు.
ప్రమాదాలే గాని ప్రమోదాలు తెలిసిరావు.


అన్నీ ప్రయత్నాలే.
ప్రయాసలే
అడియాసలే.

మనం తయారు చేసుకున్న పురాకృత రహదారి పైనే
విధాత నిర్ణయాల శకటం పయనిస్తోంది.

అది సాగేదే గాని ఆగేది కాదు.
ఆ రాత తుడిపితే పోయేది కాదు.
కడిగితే కనిపించక పోదు.

దానిని తుడిపే శక్తి మనకు లేదు.
చెడిపే యుక్తి మనకు తెలిసి రాదు.
అందుకే,
పరమాత్మ చరణ కమలాలను ఆశ్రయించాలి.





శ్రీమతి సి.పద్మ

భావన లోనే భాగ్యం

శాస్త్రాన్ని సంప్రదాయబద్ధంగా బోధించే సద్గురువు సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం. ప్రేమ జ్ఞానాల మూర్తిమత్వమే ఆచార్యుడు. అట్టి గురువు ప్రమాణాన్ని నిరంతరం అందిస్తూనే ఉన్నా తనలో వికాసం కలగక పోవడానికి శిష్యుడి అయోగ్యతయే కారణం కాని శాస్త్ర ప్రమాణం లోనో గురుబోధ లోనో దోషం కాదు. తల్లి పౌష్టికమైన ఆహారాన్ని తినిపిస్తూనే ఉన్నా బిడ్డ పెరగడం లేదు అంటే అది బిడ్డ ఆరోగ్యంలో లోపమే కాని తల్లి పెట్టే ఆహారంలో కాదు. శిక్షణ యోగ్యుడైన శిష్యుడికే జ్ఞానం లభ్య మవుతుంది. అర్హత కరువైనపుడు గురువు ఎంత కాలం బోధించినా, శిష్యుడు ఎంతగా విన్నా ప్రమాణం ఫలించదు.

సూర్యుడు లోకాని కంతటికి వెలుగు నిచ్చినట్లు, గాలి పీల్చే వారందరికి ప్రాణం పోసినట్లు, నీరు అందరి దాహం తీర్చినట్లు భేద మెరుగని గురుబోధకు అందరినీ ఉద్ధరించే శక్తి ఉంది.

'ఎన్ని వేల మంది వింటూ ఉన్నా, నేను బోధించేది ఒకరికే' అంటారు గురుదేవులు. ఆ ఒకరు ఎవరైనా కావచ్చు, ఎందరైనా కావచ్చు, లేదా అందరూ కావచ్చు. చెప్పే విషయం ఒకటే కనుక శ్రద్ధతో ఎవరు విన్నా అది వారికి సుస్పష్టం అనేది గురుదేవుల మాటల లోని అంతరార్థం. అందుకే భగవద్గీతలో భగవంతుడు కూడా మధ్యమధ్యలో 'శ్రుణు' అంటూ ఉంటాడు. అర్జునుడు వింటూనే ఉన్నాడు. రెండవ పని చేయడం లేదు. అయినా పరమాత్మ 'విను' అని ఎందుకన్నాడో గురుదేవులు మనకు అనేకసార్లు వివరించారు. మన గురుదేవులు కూడా ప్రవచనం మధ్యలో హాస్యాలతో, గానాలతో, కథలతో మనలను మేలుకొలుపుతూ, వెన్ను తడుతూ ముందుకు నడుపుతూ ఉంటారు. గురుదేవుడు ఏ మాట పలికినా అది నా కోసమే, నన్ను సరిచేయడం కోసమే అనుకున్నప్పుడే శిష్యుడి శరణాగతి పూర్ణ మవుతుంది. పూర్ణ శరణాగతి ఉన్నప్పుడే మనిషిలో మార్పు కలుగుతుంది. మనిషి మారినపుడే జ్ఞానం సిద్ధిస్తుంది. గురుబోధ యొక్క ఉద్దేశము నేనే, ప్రయోజనమూ నేనే అనే నిశ్చయాభిప్రాయమే శ్రద్ధ. మన శ్రద్ధయే మనలను ఉద్ధరిస్తుంది.

గత అయిదు వారాలుగా పదమూడవ అధ్యాయం క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగంపై గురుదేవుల బోధ సాగుతూ ఉంది. అందులో అయిదు శ్లోకాలు (7 నుండి 11 వరకు) అధ్యాయానికే పంచ ప్రాణాల వంటివి. ఆధ్యాత్మిక సాధకునికి ఊపిరి వంటివి. ***అమానిత్వ మదంభిత్వం అహింసా క్షాన్తి రార్జవమ్*** అంటూ ప్రారంభమై ***అధ్యాత్మ జ్ఞాన నిత్యత్వం తత్త్వజ్ఞానార్థ***

దర్శనమ్ అనే సాధనలతో సమాప్తమయ్యే ఈ ఇరవై జ్ఞానార్హతలను గురుదేవులు విశద పరుస్తూ ఉంటే ప్రతి శ్రోత వింటున్న విషయాన్ని తనకు అన్వయించుకుంటూ, తనలో ఏవి ఎంత ఉన్నాయి? ఏవేవి ఎంతెంత కొరతతో ఉన్నాయి? తన సాధన ఏ కోణంలో మలుపు తిరగాలి? ఏ విషయాలలో ద్విగుణీకృతం కావాలి? గమ్యానికి తాను ఎంత దూరంలో ఉన్నాడు? ఆ దూరాన్ని తన ఆయుశ్శేషం భర్తీ చేయగలుగుతుందా? అనే ఆలోచనలలో మునిగి మూగబోతూ ఉన్నాడు. 'ఈ ఇరవై జ్ఞానార్హతలను సాధించనిదే మోక్షం సిద్ధించదు' అనే గురుదేవుల వాక్యం తీవ్ర ముముక్షువులలో ఈ విధమైన అంతరేక్షణను, అంతర్మథనాన్ని సృష్టించడం తథ్యం. అనన్య భక్తికి, సమచిత్తత్వానికి గురుదేవులు ప్రతిరూపం. అధ్యాత్మ జ్ఞానానికి, తత్త్వజ్ఞానార్థ దర్శనానికి గురుదేవులే దర్పణం. వేదికపై నుండి ఏదైతే బోధిస్తారో నిత్యము తాము జీవిస్తూ మనకు దానినే చూపిస్తారు. చూచే కళ్ళు మనకు ఉండాలి. ప్రతిస్పందించే హృదయం కావాలి. అంతే.

శుభారంభం

మే 31వ తేది ఆదివారం మోక్షధామం తరగతికి హాజరైన భక్తులు ఖమ్మం సత్సంగ సభ్యులు. 1979వ సంవత్సరంలో పూజ్య గురుదేవులు తమ అమృత హస్తాలతో స్థాపించిన సత్సంగం ఖమ్మం సుందర సత్సంగం. 1979వ సంవత్సరం ప్రారంభంలో గుంటూరు పట్టణంలో గురుదేవులు జ్ఞానయజ్ఞం నిర్వహించినపుడు వారికి తమ స్వగృహంలో ఆతిథ్య మిచ్చి, భక్తి శ్రద్ధలతో సేవించిన వారు శ్రీ కుందా రోశయ్య గారు, వారి కుటుంబ సభ్యులు. శ్రీ రోశయ్య గారి తల్లి, వారి సతీమణి, కుమారులు, కుమార్తెలు, వారి పరివారాలు, మనుమలు, మనుమరాండ్లు - అంతా అయిదు తరాల వాళ్ళు శ్రీ స్వామీజీ వారి శిష్యరికంలో, శుశ్రూషలో ధన్యతను పొందిన పుణ్యాత్ములు.

గుంటూరు యజ్ఞంలో పూజ్య గురుదేవుల బోధల వల్ల అమితంగా ప్రభావితమైన రోశయ్య గారి కుమార్తె శ్రీమతి గిరిజ, వారు నివసించే ఖమ్మం నగరంలో సత్సంగం ప్రారంభించ వలసిందిగా, యజ్ఞం నిర్వహించ వలసిందిగా తోటి భక్తులతో కలసి ప్రార్థించగా గురుదేవులు అంగీకరించారు.

అది ఆషాఢ శుద్ధ ఏకాదశి. పాండురంగ జయంతి. హృదయంలో భక్తి అంకురించడానికి, సత్సాంగత్యం పుష్పించి ఫలించడానికి అనువైన పర్వదినం. అటువంటి అద్భుతమైన గడియలలో ప్రారంభించబడిన సత్సంగం ఆనాటి నుండి నేటి వరకు ఈ 47 సంవత్సరాలు ఎంతో క్రమశిక్షణతో కార్యక్రమాలను నిర్వహిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వృద్ధి చెంది గురుదేవుల హృదయంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని పొంద గలిగింది. ఆ తరువాత రాష్ట్ర మంతటా, గురుదేవులు గీతాజ్ఞాన యజ్ఞాలు నిర్వహించిన చిన్న చిన్న ఊళ్ళు మొదలు పెద్ద పెద్ద పట్టణాల వరకు అనేకమైన సుందర సత్సంగాలు ప్రారంభించ బడ్డాయి.

పూజ్య స్వామీజీ ఖమ్మంలో ప్రథమ జ్ఞానయజ్ఞం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించగా అక్కడ హాజరైన వేలాది మంది భక్తులతో పాటు మాజీ ప్రధాని శ్రీ పి.వి.నరసింహారావు గారు, శ్రీ శివశంకర్ వంటి ప్రముఖులు కూడా పాల్గొని పూజ్య స్వామీజీ వారి ఆశీస్సులను అందుకోవడం విశేషం. ఆ తరువాత ఖమ్మంలో పూజ్య గురుదేవుల జ్ఞానయజ్ఞాలు అనేకం నిర్వహించ బడ్డాయి.

1999వ సంవత్సరంలో ఒక అందమైన మురళీకృష్ణ మందిరాన్ని - సత్సంగ భవనాన్ని తమ భక్తి శ్రద్ధలకు, అన్యోన్య సహకారాలకు ప్రతీకగా సభ్యులు నిర్మించుకో గలిగారు. ఆ తరువాత 1988వ సంవత్సరంలో గురుదేవుల 41వ జన్మదిన వేడుకలు ఖమ్మంలో ఎంతో ఘనంగా జరిగాయి. ఇంతటి నేపథ్యం ఉన్న ఖమ్మం సత్సంగ సభ్యులు 55 మంది ఆశ్రమం వచ్చి, ప్రవచనానికి హాజరై, పూజ్య గురుదేవుల దర్శన భాగ్యాన్ని, ఆశీస్సులను పొందడం అటు సభ్యులకు, ఇటు గురుదేవులకు, ఆశ్రమవాసులకు కూడా ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇంతటి ఆదర్శవంతమైన సత్సంగం కోసం గురుదేవులు ప్రత్యేకించి రచించి, స్వరపరచి, పాడి వినిపించిన చైతన్య గీతికను పాఠకుల కొరకు ప్రచురిస్తున్నాము.



పాట

పల్లవి : నన్ను నీలో కలవనీ
నీలో నన్ను కరగనీ
నీవు నేను లేనిచో
జగమే ఇక లేదులే ॥ నన్ను॥

చరణములు :

(1) ఎన్ని ఉన్నా ఎందరున్నా
నీకు సరిరారులే
నీవు ఉంటే చాలు నాకు
ఏదీ మరి కోరనులే ॥ నన్ను॥

(2) మరువలేను మరపురాదు
మధురమైన బంధము
నీవే నా తోడునీడ
మనలేను దూరమై ॥ నన్ను॥

(3) నా తోడు నీవు ఉండ
నా కెందుకు మరో అండ
పిలిచినాను నీ గుడి ముందు
నీ లోనే చేరిపోనీ ॥ నన్ను॥

ఆచార్యుని సేవలో వరంగల్ సత్సంగ్

ఆ పై వారం, అనగా జూన్ 7వ తేది ఆశ్రమం వచ్చిన భక్తులు వరంగల్ సత్సంగ్ సభ్యులు. పూజ్య స్వామీజీతో వరంగల్ సత్సంగానికి ఉన్నది ఒక సుదీర్ఘమైన, ప్రేమపూరితమైన అనుబంధం. 1989వ సంవత్సరంలో వరంగల్ నగరంలో గురుదేవులు తమ 77వ జ్ఞానయజ్ఞం నిర్వహించారు. వరంగల్‌లో అదే ప్రథమ జ్ఞానయజ్ఞం. నగరవాసుల భక్తి శ్రద్ధలకు ముగ్ధులైన గురుదేవులు యజ్ఞ సమాప్తి రోజునే అక్కడ బహిరంగంగా ప్రకటించి డా॥నరసింహారావు గారిని అధ్యక్షులుగా, డా॥ బాపురావు గారిని కార్యదర్శిగా నియమించి సుందర సత్సంగం వరంగల్ శాఖను ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు, ఈ 37 సంవత్సరాలు సభ్యులు ఎంతో క్రమశిక్షణతో, నిబద్ధతతో సత్సంగాన్ని నడుపుతూ ఉన్నారు. గురుదేవులు 8 జ్ఞానయజ్ఞాలనే కాక అనేక కార్యక్రమాలను ఆ నగరంలో నిర్వహించారు. ఒక్కొక్క జ్ఞానయజ్ఞం 18 రోజులు, 10 రోజులకు తగ్గకుండా ఎంతో వైభవోపేతంగా సాగి లక్షలాది మందిని ప్రభావితం చేసింది.


2001వ సంవత్సరంలో అద్భుతమైన మురళీకృష్ణ మందిరాన్ని - సత్సంగ భవనాన్ని వరంగల్ సత్సంగ్ వారు నిర్మించుకో గలిగారు. అపురూపమైన శిల్ప కళతో, మనోహరమైన తోటలతో, అందంలో, కార్యక్రమాల నిర్వహణలో ఈ ఆలయం వరంగల్ నగరానికే తలమానికం వంటిది.

2010, డిసెంబర్ 25వ తేదీన పూజ్య గురుదేవుల 63వ జన్మదినోత్సవం వరంగల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించబడిన 18 రోజుల జ్ఞానయజ్ఞం న భూతో న భవిష్యతిగా నగరవాసుల స్మృతిపథంలో నిలిచిపోయింది. అన్నిటిని మించి 2020వ సంవత్సరం మార్చిలో 'గిరిధారి' రజతోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన 240వ గీతా జ్ఞానయజ్ఞం నగర చరిత్ర లోనే సువర్ణాక్షరాలతో లిఖింపబడింది. గత 37 సంవత్సరాలుగా ఎన్నో వైద్య శిబిరాలను, అన్నదాన, విద్యాదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉద్యమానికి ఎనలేని సేవలందిస్తూ ఉన్న సత్సంగ ప్రముఖులను, పటిష్టమైన మాతృమండలి సభ్యులను తలచుకుంటూ వేదికపై గురుదేవులు ఇలా స్పందించారు :

'డా॥ బాపురావు, డా॥ నరసింహారావు గార్లు నిర్వహించిన కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయ మైనవి. డా॥ బాపురావు గారు వయస్సులో నా కంటే ఆరు నెలలు పెద్దవాడు. ఇటీవల ఆయన ఆరోగ్యం సరిగా లేదు. అయినా మీ అందరితో పాటు ఈ రోజు ఇక్కడ ఉండాలని, ఈ వేడుకనంతా ప్రత్యక్షంగా తిలకించాలని ఆయన చాలా తపన పడ్డాడు. తన ఆశను ఫోనులో వెలిబుచ్చగా నేనే వారించి నా ఆశీస్సులు ఆయనకు, ఆయన సతీమణి శ్రీమతి విజయమ్మకు ఎల్లప్పుడూ ఉంటాయని, వారి ప్రతినిధులుగా ఇక్కడ మనతో పాటు ఉన్న కుమార్తె, అల్లుడు శ్రీమతి రేఖ, డా॥ అశోక్ ఆ వెలితిని ఆయనకు లేకుండా చేయగలరని ఊరడించాను. ఇక్కడకు ఒక యాభై మంది సభ్యులు మాత్రమే రాగలిగారు.

వయసు మళ్ళిన వాళ్ళు ఎందరో రాలేకపోయారు. అయినా వాళ్ళంతా నా కళ్ళ ముందు కదులుతూ, మనసులో మెదులుతూనే ఉన్నారు. వచ్చిన వారి కోసం, రాలేక పోయిన వారి కోసం నేను ప్రేమతో వ్రాసిన పాటను పాడి వినిపిస్తున్నాను.

పాట



పల్లవి : నీవే సత్యము ఇలలోన
నిత్యము నీవే నా కలలోన
విధి నిలిచింది ఇరువురి నడుమ
కననీక నిను కలవనీక ॥ నీవే ॥

చరణములు :

(1) పెనుగాలి వీచినా
ప్రాణహాని కలిగినా
నీ తలపు మానలేను
నిను వీడి ఉండలేను ॥ నీవే ॥

(2) ఆపదలు వచ్చినా
సంపదలు పోయినా
పట్టించుకోను
పట్టి నిన్ను విడువను ॥ నీవే ॥

(3) నీ మనస్సు ఎరుగక
నా బ్రతుకు తెలియక
దారిని గానలేక
అయ్యాను తికమక ॥ నీవే ॥

(4) ఎన్ని ఉన్నా, ఎందరున్నా
నీకు సరిరారులే
నీవు ఉంటే చాలు నాకు
ఏది నిన్ను కోరనులే ॥ నీవే ॥

గురుదేవుల దివ్య మార్గంలో గజ్వేల్ సుందర సత్సంగ్

జూన్ 14వ తేది ఆదివారం ఆశ్రమం ఏతెంచిన భక్తులు గజ్వేల్ సుందర సత్సంగ్ సభ్యులు. అరవై ఐదు మంది సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధలతో మోక్షధామం తరగతికి హాజరై గురుదేవుల అనుగ్రహానికి పాత్రులయ్యారు.

1991వ సంవత్సరంలో పూజ్య గురుదేవులచే స్వయంగా స్థాపింపబడిన గజ్వేల్


సత్సంగ్ గత 35 సంవత్సరాలుగా ఎంతో ఆదర్శవంతంగా, అవగాహనతో ముందుకు సాగుతూ సభ్యుల మధ్య ఉన్న పరస్పర ప్రేమ, అన్యోన్య సహకారాలకు అద్దం పడుతుంది. 2001వ సంవత్సరంలో ఒక అందమైన మురళీకృష్ణ మందిరాన్ని, సత్సంగ భవనాన్ని సభ్యులు నిర్మించుకో గలిగారు.

కార్యకర్తలలో ప్రముఖులు, ఆది నుండి సత్సంగ్ బాధ్యతలను, కార్యక్రమాలను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్న శ్రీ శివకుమార్, శ్రీమతి వినోద దంపతులు భక్తికి సమర్పణకు పెట్టింది పేరు. గురుదేవుల ప్రవచనానంతరం వీరు సకుటుంబంగా వేదిక మీదకు వచ్చి గురుదేవుల ఆశీస్సులను అందుకున్నారు. శ్రీమతి వినోద సత్సంగ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు చిన్న చిన్న ఉపన్యాసాలతో జనులను ప్రభావితం చేస్తూ ఉంటారు. ఆలయంలో శ్రీకృష్ణాష్టమి, గీతాజయంతి, శ్రీరామనవమి వంటి పర్వదినాలలో వెయ్యికి పైగా భక్తులు వచ్చినపుడు ఆమె తన ఉపన్యాసాలలో పూజ్య గురుదేవులు తమ బోధల వల్ల ఎలా లక్షలాది జనులను ప్రభావితం చేస్తూ ఉంటారో, గురుదేవుల అవిరళ కృషి జన జీవితంలో ఎలా నిత్య వెలుగులను నింపుతూ ఉందో వివరిస్తూ శ్రోతల మనస్సులను ఆకట్టుకుంటారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో కూడా ఆమె ఈ విధం గానే సత్సంగ కార్యక్రమాలు జరుపుతూ ఉంటారు.

వేదిక పైన ఆమెను మాట్లాడవలసిందిగా కోరినపుడు ఆమె గురుదేవులతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని, చిన్న వయస్సు లోనే గురుదేవుల బోధలు తనలో ఆధ్యాత్మిక బీజాలను ఎలా నాటింది వివరిస్తూ, గురుదేవుల ప్రవచనాన్ని ఆలకించని రోజు ఆమెకు నిద్రాహారాలు కూడా కరువే అని పలికినపుడు సభ కరతాళ ధ్వనులతో మారుమ్రోగింది.

ఇటు కుటుంబపరంగా చూసినా గురుదేవుల ఆశీస్సులతోనే వారి ముగ్గురు బిడ్డలు అభివృద్ధి లోకి వచ్చారని, తనకు ఈ మార్గంలో తన భర్త పూర్తి సహకారం లభించడం కేవలం గురుకృపే అని స్పందించి పలికారు. పెద్ద కుమార్తె డా॥ రోజారాణి, ఇ.ఎన్.టి. సర్జన్ (హైదరాబాద్). కుమారుడు డా॥ చైతన్యానంద్, ఆర్థోపెడిక్ సర్జన్ (గజ్వేల్). చిన్న కుమార్తె శ్రీమతి సహజరాణి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (హైదరాబాద్). వీరంతా ఎంత ప్రగతిని సాధించినా గురుదేవుల మార్గాన్ని విడువలేదు అనే విషయం సర్వులకు స్ఫూర్తిదాయకం.

అనంతరం, శ్రీ శివకుమార్ దంపతులు గురుదేవులకు సువర్ణ అంగుళీయాన్ని సమర్పించి సత్కరించారు. గజ్వేల్ సత్సంగం కోసం గురుదేవులు రచించి, అచ్చమైన శాస్త్రీయ కర్ణాటక సంగీత శైలిలో స్వరపరచి పాడిన చైతన్య గీతికను ఈ క్రింద ప్రచురిస్తున్నాము.



పాట

పల్లవి : అభయ మొసగ రాదా రాధాప్రియ
సరగున జేరి సంతస మొనరింప ॥ అభయ ॥

చరణములు :


(1) దేహము నిత్యము కాదని తెలుసు
నాది యన్నదే లేదని తెలుసు
తెలిసియు తెరువును తెలియని తనము
మరువము మదిలో నీ శుభ చరితము ॥ అభయ ॥


(2) కామక్రోధాల కాంతారమున
అజ్ఞాన చీకటి అంతర్యమున
దిక్కు తోచని చిక్కు బ్రతుకులో
చూడకు లోపము బాపుము శోకము ॥ అభయ ॥


(3) సుందర హృదయము నీ మందిరము
సుందర దేహము నీ వాహనము
నిన్ను నమ్ముటే నిఖిల లోకమున
నిరవధి సుఖము చైతన్య సన్నుత ॥ అభయ ॥

జై జై గురుదేవ!


రాజపోషకులు
రూ.5,000/-


శ్రీ వి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం
హైదరాబాద్


శ్రీ వి.బాబురావు
హైదరాబాద్



శ్రీ కె.రామచంద్రయ్య
నల్గొండ



శ్రీ ఎ.రాఘవేంద్ర
హైదరాబాద్


శ్రీ ఎ.అభిలాష్
హైదరాబాద్


శ్రీ పి.వీరస్వామి
హైదరాబాద్


శ్రీ జి.కృష్ణ
హైదరాబాద్


శ్రీ కె.రాజన్న
ఆదిలాబాద్


శ్రీ ఎన్.ఎస్.కె.ప్రసాద్
హైదరాబాద్


సుందర సత్సంగ్
ఆసిఫాబాద్


సుందర సత్సంగ్
విజయవాడ



చి॥ ఆద్యకృష్ణ
హొసూర్


శ్రీమతి కె.విద్యావతి
హైదరాబాద్


సుందర సత్సంగ్
దీపాయిగూడ


శ్రీమతి వై.రమ
హైదరాబాద్


సుందర సత్సంగ్
చీరాల



శ్రీ జి.భాస్కర్ రావు
హైదరాబాద్


శ్రీమతి డి.లక్ష్మీ కళ్యాణి
నాయుడుపేట



శ్రీమతి కె.వసంత
హైదరాబాద్



శ్రీమతి కె.శుభావతీ జ్యోతి
హైదరాబాద్


డా॥ కుమారి కె.హరిప్రియ
హైదరాబాద్


శ్రీ వై.కృష్ణానంద రెడ్డి
ఆదిలాబాద్


శ్రీమతి బి.శ్యామల
హైదరాబాద్


శ్రీ డి.వి.ఎన్.మల్లికార్జున శర్మ
హైదరాబాద్


శ్రీమతి వి.జానకి
హైదరాబాద్



ఆత్మ బంధువులారా
ఓం నమో భగవతే వాసుదేవాయ.

సాధకుని జీవితంలో కర్మయోగం ప్రాధాన్యతను సంతరించుకున్నప్పుడు వెలుగు చూచే స్వీకారము - సమర్పణము అనే రెండు విషయాలలో స్వీకారమును గూర్చి గత మాసం 'గిరిధారి'లో చర్చించుకున్నాం. ఇపుడు సమర్పణను చర్చించుకుందాం.

మనకు జీవితంలో ఉన్నవి, ప్రాప్తించేవి ప్రారబ్ధ ఫలాలు. ఉన్నవన్నీ మన కొరకే. కాని, అవేవీ మనవి కావు. ఉన్నవన్నీ ఉమాపతివే. మనది అంతా వినియోగమే. విని ఆ తరువాత శ్రద్ధగా ఆచరించవలసిన యోగమే. కర్మయోగమే.

ఆలయంలో అర్చనానంతరము లభించేది ఏదైనా ప్రసాదమే. అది పువ్వే కావచ్చు. పండే కావచ్చు. మరొక వస్తువు కావచ్చు. ప్రసాద మనేది వస్తువు కాదు. భావన.

ప్రసాద మనే భావన సమర్పణ భావాన్ని ఆవిష్కరిస్తుంది. అందుకనే ఆలయంలో లభించిన ప్రసాదాన్ని అక్కడ మనకు కనిపించే వారితో పంచుకుంటాం. ప్రేమతో వితరణ చేస్తాం. పరమాత్మ ప్రసాదాన్ని పంచుకోకుండా ఆరగించలేము.

ఈ ప్రపంచంలో మనకు లభించేవన్నీ ప్రసాదాలే. అందుకని మనకు సరిపోగా మిగిలిన వాటిని ప్రసాద భావనతో పరులకు వినియోగపడేలా సమర్పిస్తాము. ఇవ్వడము వేరు, సమర్పించటము వేరు.

ఇవ్వటములో ఇచ్చేవాడు, పుచ్చుకొనేవాడు మాత్రమే ఉంటారు. సమర్పణలో మరొక వ్యక్తి ప్రవేశిస్తాడు. అతడే భగవంతుడు. ఆయన ఇచ్చేవాడిలో నిలిచి కర్తృత్వాన్ని లేకుండా చేస్తాడు. పుచ్చుకొనేవాడిలో నిలిచి కర్తృత్వాన్ని, భోక్తృత్వాన్ని లేకుండా చేస్తాడు.

ఇచ్చేందుకు మనం ఈ ప్రపంచానికి ఏమి తెచ్చాము? ఇచ్చే చేతుల్ని తప్ప. అవి కూడా పరమాత్మ కృపతోనే చలిస్తున్నాయి. చేతులు పడిపోయిన వారిని చూచినపుడు ఈ సత్యం మనస్సుకు స్పష్టమవుతుంది.

ఇచ్చేందుకు వస్తువుల్ని, ఇచ్చే చేతుల్ని, ఇవ్వాలనే చిత్తాన్ని అన్నిటినీ పరమాత్మే మనకు అనుగ్రహించాడు. ఇవన్నీ ప్రసాదాలే. వాటిని అలాగే వినియోగించుకోవాలి. ఇదే సమర్పణము.

సంగ్రహ బుద్ధి హృదయాన్ని సంకుచితంగా మార్చుతుంది. మనస్సులో ఘర్షణను సృష్టిస్తుంది. నది తనలోని జలాన్ని పంచుకుంటూ ప్రవహించినట్లు, మనిషి ప్రసాద వితరణలో తృప్తి చెందుతూ సాగిపోవాలి.

ఏదైనా ఇస్తే కర్మ. భక్తితో ఇస్తే కర్మయోగము. కర్మయోగము అంతఃకరణ శుద్ధికి, తద్వారా జ్ఞానానికి సహకరిస్తుంది. సమర్పణ భావము వలన బుద్ధి శుద్ధి పడుతుందా? బుద్ధి శుద్ధి పడిన వారికి సమర్పణ భావం కలుగుతుందా? ఇక్కడ అన్యోన్యాశ్రయత్వమే ఉంది. ఎలాగైనా జరుగవచ్చు. భక్తియే ఇక్కడ కేంద్ర విషయంగా తెలుస్తోంది. భక్తి కొరవడితే ఏదీ జరగదు. భక్తి ఉన్నప్పుడు ఎలాగైనా ప్రారంభం కావచ్చు. పవిత్ర హృదయం సమర్పిస్తుంది. అలా భక్తితో సమర్పించటంలో హృదయం పవిత్రమవుతుంది. భక్తి ఎంత ప్రధానమో భక్తి కార్యము కూడా అంతే ప్రధానము. భక్తి కార్యము ఎంత ప్రధానమో భక్తి భావము అంత ప్రధానము. భక్తి భావము లేకుండా భక్తి చేయటము సాధ్యపడదు.

ఈ జగత్తు ఈశ్వర నియామకము. ఈశ్వరాధీనంలో ఉంది. ఇక్కడ మనకు లభించేదంతా ప్రసాదమే. ఇదంతా జగత్తులోనే పొందాము. జగత్తులోనే విడిచిపెట్టి వెళ్తాము. ఈ సత్యాన్ని బుద్ధిలో భావించి హృదయాన్ని భక్తి భావనతో నింపుకోవాలి. ఆ తరువాత భక్తితో సమర్పించాలి. ఇదే ఈశ్వరార్పణ బుద్ధి. సమర్పణ అనెడి పవిత్ర కార్యంలో పరమేశ్వరుడు ఏ క్షణాన కూడా మనకు దూరంగా లేడు. ఇదే సమర్పణలో ప్రాప్తిస్తున్న సమత్వము.

శబరి నుండి రాముడు ఫలాలను గ్రహించాడు. మోక్ష ఫలాన్ని అనుగ్రహించాడు. గజేంద్రుని నుండి పువ్వును గ్రహించాడు. బంధ విముక్తిని ప్రసాదించాడు. కుచేలుని నుండి అటుకులను పుచ్చుకున్నాడు. ఐశ్వర్యాలన్నీ ఇచ్చుకున్నాడు. పరమాత్మ గ్రహించాడంటే తిరిగి అనుగ్రహించాడని అర్థము. భక్తితో మనం సమర్పించినపుడు అందుకొనే దెవరైనా వాస్తవానికి గ్రహించేది పరమాత్మయే. గ్రహించేవాడు పరమాత్మే కనుక మనకు ఆయన అనుగ్రహం తప్పక ప్రాప్తిస్తుంది.

అందుకే నిత్య పూజల్ని నిర్ణయించారు మహాత్ములు. పూజలో ఉన్నదంతా సమర్పణమే. "సమర్పయామి" అనకుండా పూజను సమాప్తి చేయలేము. ఈ సమర్పణమే జీవితంలో అనుక్షణము తొంగి చూస్తూ ఉంటుంది. కనుక భక్తునికి కర్మలు కూడా పూజలే. పరోక్ష పూజలు. ఇక్కడే పని పూజగా మారుతుంది. **(Work is worship)**

అందుకనే నీవు ఏ పని చేసినా "అర్జునా! **కురుష్వ మదర్పణం**" అని గీతలో భగవానుడు తెలిపాడు. అర్పణ భావంలో కర్త ఉన్నా లేనివాడే. అన్నిటినీ భక్తుడు చేస్తాడు. **"ఈశ్వరస్య భృత్యవత్ అహం కరోమి"** అనే భావనలో ఉంటాడు. సేవకుడు ఆచరించే కర్మలు సేవకుని కొరకు కాదు. యజమాని కొరకు.

ఈశ్వర ప్రీత్యర్థం కర్మలు జరిగేటప్పుడు మన కర్మలలో ఈశ్వరుడే ఉన్నాడు. ఈ సత్యాన్ని అవలోకించే వారిని కర్మలు బంధించవు. అందుచేత కర్మత్యాగము కాకుండా వారిలో ఫలత్యాగము గోచరిస్తూ ఉంటుంది. ఇదే సన్యాసానికి దారి తీస్తుంది. ఆత్మ జ్ఞానం వైపు నడిపిస్తుంది.

21-6-2026 ॐ స్వామి సుందర చైతన్యానంద

ఆశ్రమం

